TELANGANA SHASANA SABHA TELTEL/2016/68867

# తెలంగాణ శాసనసభ

ఎడిటర్ : పోలగోని రాజేష్
తెలుగు దినపత్రిక

Published from Hyderabad, Rangareddy, Nalgonda, Mahabubnagar, Khammam | సంపుటి : 2 | సంచిక : 102 | పేజీలు : 8 | ఆదివారం 15 సెప్టెంబర్ 2024 | వెల : 4/-

**రిపోర్టర్లు కావలెను...**

తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ శాసనసభ తెలుగు దినపత్రికకు రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తిగల, అనుభవం కలిగిన అభ్యర్థులు కావలెను..

తెలంగాణ శాసనసభ తెలుగు దినపత్రిక నెట్వర్క్ ఇంచార్జ్
పి.వెంకటేష్
9949360937,9100900931

# కేబినెట్ భేటీకి ముహూర్తం ఖరారు!

- ఈ నెల 20న కేబినెట్ భేటీ.. రేషన్ కార్డ్, హైడ్రా ఆర్డినెన్స్‌కు చట్టబద్ధత!
- రేషన్ కార్డుల పంపిణీలో పారదర్శకతను పెంచడానికి మార్పులు చేర్పులు
- హెల్త్ కార్డుల విషయంలో కూడా మంత్రి మండలి చర్చించనుంది.
- ఇక హైడ్రాకు చట్టబద్ధతను తీసుకురావడానికి ఆర్డినెన్స్ ఇచ్చే అంశాలు కేబినెట్ చర్చించనున్నారు



హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో కీలక నిర్ణయాలు తీసుకునేందుకు ఈనెల 20న తెలంగాణ కేబినెట్ సమావేశం కానుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన తెలంగాణ కేబినెట్ సమావేశం సెప్టెంబర్ 20న సాయంత్రం 4 గంటలకు సచివాలయంలో జరగనుంది. కొద్ది రోజులుగా పెండింగ్‌లో ఉన్న పలు కీలక అంశాలపై రాష్ట్ర మంత్రి మండలి కీలక నిర్ణయం తీసుకోనుంది. ప్రధానంగా రేషన్ కార్డులకు సంబంధించిన విధానాలు ఖరారు చేయాలని కేబినెట్ యోచిస్తోంది. అర్హులైన కుటుంబాలకు రేషన్ కార్డుల పంపిణీలో పారదర్శకతను పెంచడానికి మార్పులు చేర్పులు చేయాలన్న ఆలోచనతో కేబినెట్ నిర్ణయం ఉండబోతున్నట్లు తెలుస్తోంది. రేషన్ కార్డులు పొందే అర్హతలపై సవరణలు చేసి, ప్రజలకు మరింత సౌలభ్యంగా అందజేయాలనే ప్రతిపాదనపై నిర్ణయం తీసుకోనున్నారు. ఇక, హెల్త్ కార్డుల విషయంలో కూడా మంత్రి మండలి చర్చించనుంది. సాధారణ ప్రజలకు ఆరోగ్య సేవల విస్తరణను సులభతరం చేయడానికి ఆరోగ్య కార్డుల పంపిణీపై రాష్ట్ర కేబినెట్ కీలక నిర్ణయం తీసుకోనుంది. ఇక హైడ్రాకు చట్టబద్ధతను తీసుకురావడానికి ఆర్డినెన్స్ ఇచ్చే అంశాలు కేబినెట్ చర్చించనున్నారు. హైడ్రా ఇప్పటి వరకు 99 జీవో ద్వారా మాత్రమే కొనసాగుతుంది. - మిగతా3లో



## విద్యుత్ రంగంలో దేశానికే తెలంగాణ ఆదర్శం

- 2030 నాటి విద్యుత్ డిమాండ్‌ను అంచనా వేస్తూ గ్రీన్ ఎనర్జీ సాధన దిశగా కృషి
- పైలెట్ గ్రామాలను ఎంపిక చేసి పూర్తి స్థాయిలో రైతుల మోటార్లకు సోలార్ పంపు సెట్ల ఏర్పాటు
- టెయిల్ ఎండ్ ప్రాంతాల సాగునీటి పరిష్కారానికి పత్తిపాక రిజర్వాయర్ నిర్మిస్తాం
- ఎల్లంపల్లి భూ నిర్వాసతులకు 18 కోట్ల పరిహారం అందజేత
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

హైదరాబాద్

విద్యుత్ రంగంలో దేశానికే ఆదర్శంగా తెలంగాణను తీర్చి దిద్దుతామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శనివారం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలో రాష్ట్ర ఐటీ - మిగతా3లో



## హైడ్రా చట్టబద్ధమైనదే

- హైడ్రాకు చట్టబద్ధత కల్పిస్తూ ఆర్డినెన్స్ రాబోతుంది
- హైడ్రా కమిషనర్ రంగనాథ్..
- చాలా మంది హైడ్రాపై అనేక అనుమానాలు లేవనెత్తున్నారు
- కొంతమంది కోర్టులను సైతం ఆశ్రయించారు
- హైడ్రాను చట్టబద్ధం చేసేందుకు తెలంగాణ సర్కార్ పని చేస్తుంది
- త్వరలో క్యాబినెట్ ఆమోదంతో దీనికి విశేషాధికారాలు రానున్నాయి

హైదరాబాద్

హైడ్రాకు చట్టబద్ధత కల్పిస్తూ అక్టోబర్ లోపు ఆర్డినెన్స్ రాబోతుందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ సంచలన విషయాన్ని వెల్లడించారు. చాలా మంది హైడ్రాపై అనేక అనుమానాలు లేవనెత్తున్నారని, కొంతమంది కోర్టులను సైతం ఆశ్రయించారని.. అలాంటి వారికి త్వరలోనే సమాధానం దొరుకుతుందని రంగనాథ్ - మిగతా3లో



## హ్యాట్రిక్ విక్టరీతో ఆశీర్వదించండి

- 100 రోజుల్లోపై రైతులు, పేదలు, యువకులు, మహిళలకు లబ్ధి చేకూర్చేందుకు భారీ నిర్ణయాలు తీసుకుంటాం
- పేద కుటుంబాలకు 3 లక్షల పక్కా గృహాలకు ఆమోదం తెలిపాం'
- అక్కడికి వెళ్లాలంటే భయపడే రోజులు పోయాయ్..
- వారసత్వ రాజకీయాలు చేసే పార్టీలే దేశంలో అభివృద్ధిని దెబ్బతీశాయి
- 'ఈ ఎన్నికలు జమ్మూకశ్మీర్ భవిష్యత్తును నిర్ణయించనున్నాయి
- స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి జమ్మూకశ్మీర్‌ను విదేశీ శక్తులు లక్ష్యంగా చేసుకున్నాయి
- జమ్మూకశ్మీర్ ఎన్నికల ప్రచారంలో ప్రధాని

## పేద ప్రజల కడుపు కొట్టడానికి సీఎం అయ్యావా?



- చేతగాని సీఎం రేవంత్ వల్లే ఇదంతా?
- పాడి కౌశిక్ రెడ్డిని హౌస్ అరెస్ట్ చేసి, పోలీసులే దాడి చేయించారు
- దాడి సమయంలో విధుల్లో ఉన్న పోలీసులను సస్పెండ్ చేయాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఅర్ డిమాండ్
- ఆ అధికారులను సస్పెండ్ చేస్తారో, తొలగిస్తారో...
- దమ్ముంటే రేవంత్ రెడ్డి ఓ నిర్ణయం తీసుకోవాలి: కేటీఆర్
- ఆదర్శ్ నగర్‌లో 75 ఇళ్లను కూల్చేశారని మండిపాటు
- పేద ప్రజల కడుపు కొట్టడానికి ముఖ్యమంత్రి అయ్యావా? అని నిలదీత
- రేవంత్ రెడ్డి పాలమూరు బిడ్డల కడుపు కొడుతున్నారని ఆగ్రహం

హైదరాబాద్

బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని హౌస్ అరెస్ట్ చేసి, పోలీసులే దాడి చేయించారని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఅర్ ఆరోపించారు. పాడి కౌశిక్ రెడ్డిని పరామర్శించిన అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. తొమ్మిదిన్నర నెలలుగా అసమర్థుడి జీవనయాత్రలా రేవంత్ ప్రభుత్వం కొనసాగుతుందని విమర్శించారు. 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని, రెండు లక్షల రుణమాఫీ అని చెప్పి, రెండు లక్షల ఉద్యోగాలు అని చెప్పి అన్ని వర్గాలను రేవంత్ రెడ్డి మోసం చేశారని కేటీఆర్ అన్నారు. ముఖ్యమంత్రి స్వయంగా ఎమ్మెల్యేల ఇంటికి చేరి, కాళ్లు పట్టుకొని మరి కండువాలు కప్పుతాడని కేటీఆర్ విమర్శించారు. పది మంది ఎమ్మెల్యేలు పోయారు, ఇంకా వస్తారు అని కాంగ్రెస్ మంత్రులు నుంచి ఎమ్మెల్యేల వరకు మాట్లాడుతున్నారని అన్నారు. - మిగతా3లో




## గల్ఫ్ సంక్షేమ బోర్డు ఏర్పాటు

- ప్రజా భవన్‌లో జరిగే ప్రజావాణిలో గల్ఫ్ బాధితుల కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు
- మరణించిన గల్ఫ్ కార్మికుల కుటుంబానికి 5 లక్షల ఎక్స్ గ్రేషియా..
- గల్ఫ్ కార్మిక కుటుంబాల పిల్లలకు గురుకులాల్లో సీట్లు
- రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్

గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం కట్టుబడి ఉంటామని తెలంగాణ ప్రభుత్వం మరోసారి స్పష్టం చేసింది. గల్ఫ్ కార్మికుల కోసం గల్ఫ్ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని ప్రకటన చేసింది. గల్ఫ్ కార్మికుల కోసం తీసుకోవాల్సిన చర్యలపై రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన గల్ఫ్ కార్మికులు అధికంగా ఉండే నియోజకవర్గ ఎమ్మెల్యేలు ఇతర ముఖ్య నేతలతో ఈ రోజు సమావేశం జరిగింది. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, టీపీసీసీ ఎన్ఆర్ఐ సెల్ - మిగతా3లో



## జ్ఞాన్‌వాపి మసీదు కాదు

- సీఎం యోగి సంచలన వ్యాఖ్యలు
- నిజానికి అది శివుడి దేవాలయం
- పరమేశ్వరుడి సన్నిధికి వచ్చే భక్తులు గందరగోళానికి గురవుతున్నారు
- ఇది జాతీయ ఐక్యత, సమగ్రతకు కూడా అతిపెద్ద అడ్డంకిగా మారింది

## అక్కగా వచ్చా, సీఎంగా కాదు..



- నిరసన శిబిరంలో వైద్యులతో మమతా బెనర్జీ
- బాధితురాలికి న్యాయం జరగాలనే తాను కోరుకుంటున్నా
- రోడ్లపై మీరు నిరసనలు చేస్తుంటే నేను నిద్రలేని రాత్రులు గడుపుతున్నాను
- మీ డిమాండ్లను అధ్యయనం చేస్తాను
- దోషులను తేలిన వారిపై చర్యలు తీసుకుంటాను

# హ్యాట్రిక్ విక్టరీతో ఆశీర్వదించండి

**న్యూఢిల్లీ:** కేంద్రంలో వరుసగా మూడోసారి ప్రజాసేవ చేసేందుకు తనను ఆశీర్వదించిన ప్రజలు హర్యానాలోనూ బీజేపీకి 'హ్యాట్రిక్' విజయాన్ని అందించాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కోరారు. హర్యానా ప్రజల ఉత్సాహాన్ని చూస్తే బీజేపీని తిరిగి గెలిపించాలనే కృతనిశ్చయంతో ఉన్నట్టు చెప్పగలనని అన్నారు. వారసత్వ రాజకీయాలు ప్రజాస్వామ్యానికి మంచిది కాదని, వారసత్వ రాజకీయాలు చేసే పార్టీలే దేశంలో అభివృద్ధిని దెబ్బతీశాయని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆయన శనివారం జమ్ముకశ్మీర్‌లోని దోడా జిల్లాలో పర్యటించారు. అప్రకటిత కర్ఫ్యూలు ఉండవని, ఆ రోజులు ముగిశాయని అన్నారు. అదేవిధంగా బీజేపీ కార్యకర్తలకు ప్రధాని కృతజ్ఞతలు తెలియజేశారు. ఇంకా ప్రధాని ఏమన్నారంటే.. 'ఈ ఎన్నికలు జమ్ముకశ్మీర్ భవిష్యత్తును నిర్ణయించనున్నాయి. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి జమ్ముకశ్మీర్‌ను విదేశీ శక్తులు లక్ష్యంగా చేసుకున్నాయి. ఆ తర్వాత ఈ ప్రాంతాన్ని పరివారవాదులు వంచన చేయడం ప్రారంభించారు. మీరు విశ్వసించిన రాజకీయ పార్టీలు మీ పిల్లల భవిష్యత్తును పట్టించుకోలేదు. వాళ్లు వాళ్ల వారసుల భవిష్యత్తుపైనే దృష్టిపెట్టారు. జమ్ముకశ్మీర్ యువత ఉగ్రవాదంతో బాధపడింది. ఈ వారసత్వ పార్టీలు మిమ్మల్ని తప్పుదోవ పట్టించి వేడుక చూశాయి.' అని విమర్శించారు.

**100 రోజులు కాకుండానే...**



రైతులు, పేదలు, యువకులు, మహిళలకు లబ్ధి చేకూర్చేందుకు కేంద్రం ఇటీవల తీసుకున్న పలు నిర్ణయాలను మోదీ ఈ సందర్భంగా ప్రస్తావించారు. "లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోపై రైతులు, పేదలు, యువకులు, మహిళలకు లబ్ధి చేకూర్చేందుకు భారీ నిర్ణయాలు తీసుకుంటామని నేను వాగ్దానం చేశాను. ఇంకా 100 రోజులు కూడా పూర్తికాకుండానే రూ.15 లక్షల కోట్ల పథకాలను మా ప్రభుత్వం ప్రారంభించింది. పేద కుటుంబాలకు 3 లక్షల పక్కా గృహాలకు ఆమోదం తెలిపాం' అని మోదీ తెలిపారు. హర్యానాలో బీజేపీ ప్రభుత్వం పనితీరుతో పొరుగున ఉన్న హిమాచల్ ప్రదేశ్‌లోని కాంగ్రెస్ సర్కార్‌తో మోదీ పోల్చారు. హిమాచల్ ప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ తప్పుడు వాగ్దానాలు చేసిందన్నారు. ఫలితంగా వేతనాల కోసం ప్రభుత్వ ఉద్యోగులు నిరసలకు దిగుతున్నారని అన్నారు. కాగా, హర్యానాలోని 90 అసెంబ్లీ స్థానాలకు అక్టోబర్ 5న పోలింగ్ జరుగనుంది. అక్టోబర్ 8న ఫలితాలు వెలువడతాయి.

'2000 సంవత్సరం నుంచి ఇక్కడ పంచాయతీ ఎన్నికలు జరగలేదు. కొత్త నేతలకు అవకాశం ఇవ్వలేదు. అందుకే కొత్త నాయకత్వాన్ని మీ ముందుకు తీసుకురావాలని ప్రయత్నించాను. తర్వాత వరుసగా స్థానిక సంస్థల ఎన్నికలు జరిగాయి. ప్రజాస్వామ్యాన్ని క్షేత్రస్థాయికి చేర్చడమే ఈ ఎన్నికల అసలు లక్ష్యం. ఈ ప్రాంతంలో అప్రకటిత కర్ఫ్యూలు ఉండేవని మీకు తెలుసు. లాల్‌చౌక్ వద్దకు వెళ్లాలంటే భయపడేవారు. కాంగ్రెస్ హయాంలో కేంద్రంలో హోంమంత్రిగా పనిచేసిన వ్యక్తి కూడా అక్కడకు వెళ్లలేని పరిస్థితి ఉండేది. ఆ రోజులు ముగిశాయి' అన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రధాని మోదీ వెల్లడించారు. పలు హామీలను ప్రకటించారు. కాగా జమ్ముకశ్మీర్ ఎన్నికలకు మరో నాలుగు రోజుల సమయం మాత్రమే ఉండగా.. వరుసగా ఉగ్రదాడులు, ఎన్‌కౌంటర్‌లు చోటుచేసుకోవడం కలకలం రేపుతోంది. కిష్త్వాడ్, ఉధంపుర్, పూంఛ్, రాజౌరీ జిల్లాల్లో యాంటీ టెర్రర్ ఆపరేషన్లను మరింత పెంచినట్లు భద్రతా బలగాలు వెల్లడించాయి. కాగా జమ్ముకశ్మీర్లో సెప్టెంబర్ 18 నుంచి అక్టోబర్ 1 వరకు మూడు విడతల్లో పోలింగ్ జరగనుంది.

# జ్ఞాన్‌వాపి మసీదు కాదు..

**లఖ్‌నవూ :** జ్ఞాన్‌వాపి అనేది మసీదు కాదని ఉత్తరప్రదేశ్ సీఎం యోగీ ఆదిత్యనాథ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. వారణాసిలోని జ్ఞాన్‌వాపి మసీదును ముస్లింల ప్రార్థనా స్థలంగా పిలవడంపై యోగీ అభ్యంతరం వ్యక్తం చేశారు. నిజానికి అది శివుడి దేవాలయమని ఆయన పేర్కొన్నారు. జ్ఞాన్‌వాపిని మసీదుగా పేర్కొంటున్నారని.. దీంతో పరమేశ్వరుడి సన్నిధికి వచ్చే భక్తులు గందరగోళానికి గురవుతున్నారని అన్నారు. ఇది జాతీయ ఐక్యత, సమగ్రతకు కూడా అతిపెద్ద అడ్డంకిగా మారిందని విచారం వ్యక్తం చేశారు. గతంలోనే ఈ అడ్డంకిని అర్థం చేసుకుని అప్రమత్తం అయ్యి ఉంటే.. భారత్ ఎన్నటికీ వలస పాలకుల వశమయ్యేది కాదని అభిప్రాయపడ్డారు. యోగీ కామెంట్స్ ఇప్పుడు సంచలనంగా మారాయి.

**జ్ఞానవాపి వివాదం**



17వ శతాబ్దంలో మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు ఆదేశాల మేరకు జ్ఞాన్‌వాపి ప్రాంతంలో శివాలయాన్ని కూల్చి మసీదును కట్టారని ఆరోపణలు ఉన్నాయి. ఈ వాదనలను ముస్లిం పక్షాలు ఖండిస్తున్నాయి. వారణాసి కోర్టు ఆదేశాల మేరకు జరిగిన వీడియో సర్వేలో మసీదు అని చెబుతున్న ప్రాంతంలో హిందూ దేవతల విగ్రహాలు కనిపించాయి. వాజూఖానాలోని ఓ కొలనులో శివలింగం ఆకారం వెలుగులోకి వచ్చింది. దీనిని ఫౌంటెన్ అని మసీదు పెద్దలు చెబుతుండగా.. మొఘల్ చక్రవర్తే గుడిని కూల్చేసి మసీదు కట్టించారని హిందూ సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఇరుపక్షాలు న్యాయస్థానం తలుపులు తట్టగా.. ఈ ఏడాది ఫిబ్రవరిలో, వారణాసి కోర్టు జ్ఞానవాపి మసీదు సీలు చేసిన నేలమాళిగలో హిందూ భక్తులను పూజించడానికి అనుమతించింది. కోర్టు ఆదేశం ప్రకారం.. వారణాసిలోని జ్ఞాన్‌వాపి మసీదులోని నిషేధిత ప్రాంతమైన 'వ్యాస్ కా టెఖానా'లో హిందూ భక్తులను ప్రార్థనలు చేయడానికి అనుమతించారు. డిసెంబరు 2019లో బాబ్రీ మసీదు, అయోధ్య రామాలయం వివాదంపై తీర్పు వెలువడిన నెల తరువాత జ్ఞానవాపి మసీదుపై సర్వే నిర్వహించాలనే డిమాండ్‌తో వారణాసి సివిల్ కోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ వారం ప్రారంభంలో హిందూ పక్షం భారత పురావస్తుశాఖ సర్వే అధికారులను మసీదు ప్రాంగణంలో తవ్వకానికి అనుమతించాలని వారణాసి కోర్టును అభ్యర్థించింది. దీనిపై సెప్టెంబర్ 18న కోర్టు తీర్పు వెలువరించనుంది.

# అక్కగా వచ్చా, సీఎంగా కాదు

**కోల్‌కతా:** ఆర్జీ కర్ ఆసుపత్రిలో వైద్యురాలి హత్యాచార ఘటనకు వ్యతిరేకంగా ఆరోగ్య శాఖ ప్రధాన కార్యాలయమైన 'స్వస్థ్ భవన్' ఎదుట నిరసనలు తెలుపుతున్న జూనియర్ వైద్యుల శిబిరాన్ని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ శనివారంనాడు అనూహ్యంగా సందర్శించారు. జూనియర్ వైద్యులతో నేరుగా మాట్లాడి, వారిని విధుల్లోకి చేరాలని కోరారు. ముఖ్యమంత్రిగా తాను ఇక్కడకు రాలేదని, ఒక సోదరిగా వచ్చానని, బాధితురాలికి న్యాయం జరగాలనే తాను కోరుకుంటున్నానని మమతా బెనర్జీ చెప్పారు

"రోడ్లపై మీరు నిరసనలు చేస్తుంటే నేను నిద్రలేని రాత్రులు గడుపుతున్నాను. మీ డిమాండ్లను అధ్యయనం చేస్తాను. దోషులను తేలిన వారిపై చర్యలు తీసుకుంటాను. ఏ ఉద్దేశంతో మీరు నిరసనలు చేస్తున్నారో నేను అర్థం చేసుకున్నాను. నేను కూడా స్టూడెంట్‌గా లీడర్‌గా ఉద్యమాల్లో పాల్గొన్నా. మీకు తప్పనిసరిగా న్యాయం చేస్తాను. సీనియర్లు (వైద్యులు) మీ అసిస్టెన్స్ లేకుండా పని చేయలేరు. విధుల్లో చేరాల్సిందిగా మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాను. నామీద నమ్మకంతో చర్చలకు రండి. మీ మీద ఎలాంటి చర్యలు తీసుకోనని హామీ ఇస్తున్నాను" అని వైద్యులకు సీఎం భరోసా ఇచ్చారు.

**ఇదే చివరి ప్రయత్నం**




చర్చలతో సమస్యను పరిష్కరించేందుకు తాను చాలా రోజులుగా ఎదురుచూస్తున్నానని, భద్రతా సిబ్బంది వద్దని చెప్పినప్పటికీ తాను ఇక్కడకు వచ్చానని జూనియర్ వైద్యులకు మమతా బెనర్జీ నచ్చచెప్పే ప్రయత్నం చేశారు. సమస్యను పరిష్కరించడానికి ఇదే తన చివరి ప్రయత్నమని తెలిపారు. అయితే, తమ డిమాండ్లపై చర్చ జరిగేంత వరకూ రాజీపడేది లేదని జూనియర్ వైద్యులు చెప్పడంతో మమతా బెనర్జీ అక్కడి నుంచి నిష్క్రమించారు.

# సీఎం ఇంట్లో జూనియర్ వైద్యుల సమావేశం..

**కోల్‌కతా:** పశ్చిమబెంగాల్‌లో జూనియన్ డాక్టర్లు కొనసాగిస్తున్న నిరసనల క్రమంలో శనివారంనాడు కీలక పరిణామం చోటుచేసుకుంది. జూనియర్ వైద్యుల ఈ-మెయిల్‌కు ముఖ్యమంత్రి కార్యాలయ ప్రతినిధి డాక్టర్ మనోజ్ పండిట్ స్పందించారు. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నివాసంలో సాయంత్రం 6 గంటలకు ఏర్పాటు చేస్తున్న సమావేశానికి హాజరు కావాలని జూనియర్ డాక్టర్లను ఆహ్వానించారు. దీంతో కొద్దిరోజులుగా తలెత్తిన ప్రతిష్ఠంభన తొలగే అవకాశాలు కనిపిస్తున్నాయి. వాతావరణ ప్రతికూల పరిస్థితులను కూడా లెక్కచేయకుండా ముఖ్యమంత్రి తమ నిరసనల శిబిరానికి వచ్చి మాట్లాడినందుకు జూనియర్ వైద్యులు కృతజ్ఞతలు తెలుపుతూ ఇ-మెయిల్ పంపారు. దీంతో 15 మంది ప్రతినిధులతో కూడిన జూనియర్ వైద్యుల బృందం చర్చల కోసం కాళీఘాట్‌లోని ముఖ్యమంత్రి నివాసానికి సాయంత్రం 6 గంటలకు రావాలని డాక్టర్ పంత్ వారిని ఆహ్వానించారు. కాగా, జూనియర్ వైద్యులు ప్రధానంగా 5 డిమాండ్లపై పట్టుబడుతున్నారు. రాష్ట్రంలో మెరుగైన వైద్యసేవల కోసం తమ పని పరిస్థితులను (వర్కింగ్ కండిషన్స్) మెరుగుపరచాలని, ప్రభుత్వ ఆసుపత్రుల వద్ద భద్రతను పెంచాలని, హత్యాచార బాధితురాలికి న్యాయం జరగాలని, ఆర్జీ కర్ ఆసుపత్రి ఘటనతో సంబంధం ఉన్న ఉన్నతాధికారులను తొలగించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.



## రాహుల్ గాంధీపై 'పప్పు' పోస్ట్.. నోయిడా జిల్లా కలెక్టర్‌పై కాంగ్రెస్ ఫైర్



**లక్నో:** ఉత్తరప్రదేశ్‌లోని నోయిడా జిల్లా కలెక్టర్ సోషల్ మీడియా పోస్ట్‌పై ఆరోపణలు వెల్లువెత్తాయి. దీనిపై కాంగ్రెస్ ఆగ్రహం వ్యక్తం చేసింది. లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడైన రాహుల్ గాంధీని 'పప్పు'గా ఆ పోస్ట్‌లో పేర్కొనడంపై మండిపడింది. గౌతమ్ బుద్ధనగర్ జిల్లా మేజిస్ట్రేట్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. శుక్రవారం నోయిడా జిల్లా కలెక్టర్ ఎక్స్ పోస్ట్‌లో రాహుల్‌ను పప్పుగా పేర్కొనడం ఆమోదించలేని వ్యాఖ్య అని కాంగ్రెస్ పార్టీ విమర్శించింది. ఇది కొత్త పరిణామం కాదని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, ఆ పార్టీ కమ్యూనికేషన్స్ ఇన్‌ఛార్జ్ జైరాం రమేష్ అన్నారు. గత పదేళ్లుగా దేశంలోని బ్యూరోక్రసీ, ఇతర రాజకీయేతర అధికారులు రాజకీయంగా మారారని ఎక్స్‌లో విమర్శించారు. నియమ నిబంధనలు ఉల్లంఘించిన ఆ అధికారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కాగా, నోయిడా జిల్లా కలెక్టర్ మనీష్ వర్మపై దీనిపై స్పందించారు. కొంతమంది సంఘ వ్యతిరేక వ్యక్తులు తన ఐడీ కార్డును దుర్వినియోగం చేశారని ఆరోపించారు. తప్పుడు వ్యాఖ్యలతో ఎక్స్‌లో పోస్ట్ చేశారని ప్రకటించారు. దీనిని తీవ్రంగా పరిగణించడంతోపాటు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. తప్పుడు ట్వీట్, వ్యాఖ్య చేసిన వారిని గుర్తించేందుకు సైబర్ సెల్ దర్యాప్తు చేస్తోందని చెప్పారు. వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఎక్స్‌లో పేర్కొన్నారు. ఎఫ్ఐఆర్ కాపీని కూడా అందులో పోస్ట్ చేశారు.

## అండర్‌పాస్‌లోని వరద నీటిలో మునిగిన ఎస్‌యూవీ.. బ్యాంక్ మేనేజర్, క్యాషియర్ మృతి



గురుగ్రామ్: భారీ వర్షాల నేపథ్యంలో రైల్వే అండర్‌పాస్‌లోకి భారీగా వరద నీరు చేరింది. బ్యాంక్ మేనేజర్, క్యాషియర్ ప్రయాణించిన ఎస్‌యూవీ అక్కడ మునిగిపోయింది. ఈ సంఘటనలో వారిద్దరూ మరణించారు. హర్యానాలోని ఫరీదాబాద్‌లో ఈ సంఘటన జరిగింది. దేశ రాజధాని ఢిల్లీతోపాటు నేషనల్ క్యాపిటల్ రీజియన్ (ఎన్సీఆర్) ప్రాంతాల్లో శుక్రవారం భారీ వర్షం కురిసింది. ఈ నేపథ్యంలో పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. కాగా, గురుగ్రామ్ సెక్టార్ 31లోని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ పుణ్యశ్రేయ శర్మ, క్యాషియర్ విరాజ్ ద్వివేది శుక్రవారం సాయంత్రం మహీంద్రా వాహనంలో ఫరిదాబాద్‌లోని ఇంటికి తిరిగి వెళ్తున్నారు. అయితే ఓల్డ్ ఫరీదాబాద్ రైల్వే అండర్‌పాస్ వద్ద భారీగా వరద నీరు చేరింది. అయినప్పటికీ తమ కారులో ముందుకు వెళ్లేందుకు ప్రయత్నించారు. దీంతో ఆ ఎస్‌యూవీ అక్కడ చిక్కుకుని మునిగిపోయింది. మరోవైపు వరద నీటిలో మునిగిన వాహనం నుంచి దిగి ఈదడానికి బ్యాంక్ మేనేజర్, క్యాషియర్ ప్రయత్నించారు. అయితే ఆ నీటిలో మునిగి వారు మరణించారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మునిగిన వాహనాన్ని బయటకు తీయగా అందులో మేనేజర్ శర్మ మృతదేహం ఉంది. పలు గంటలపాటు గాలింపు తర్వాత శనివారం తెల్లువారుజామున 4 గంటల సమయంలో క్యాషియర్ విరాజ్ ద్వివేది మృతదేహాన్ని గుర్తించి వెలికితీశారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మహారాష్ట్ర బీజేపీకి షాక్.. కాంగ్రెస్ గూటికి తిరిగొచ్చిన విదర్భ సీనియర్ నేత




**ముంబై:** మహారాష్ట్రలో బీజేపీకి ఊహించని షాక్ తగిలింది. విదర్భ సీనియర్ నేత గోపాల్‌దాస్ అగర్వాల్ కాంగ్రెస్ గూటికి తిరిగి వచ్చారు. ఇటీవల బీజేపీకి రాజీనామా చేసిన ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరారు. గతంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడైన గోపాల్‌దాస్ వరుసగా మూడు సార్లు 2004, 2009, 2014లో గోండియా ఎమ్మెల్యేగా గెలిచారు. అయితే 2019 అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీజేపీలో ఆయన చేరారు. ఆ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థి వినోద్ ఎస్ అగర్వాల్ చేతిలో ఓడిపోయారు. కాగా, త్వరలో మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో బీజేపీకి ఆయన షాక్ ఇచ్చారు. శుక్రవారం ఆ పార్టీకి రాజీనామా చేశారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాకు తన రాజీనామా లేఖను పంపారు. అనంతరం ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి రమేష్ చెన్నితాల, మహారాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు నానా పటోల్, అంసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడు విజయ్ వాడెట్టివార్, మాజీ సీఎం పృథ్వీరాజ్ చవాన్, మాజీ మంత్రులు నితిన్ రౌత్, సునీల్ కేదార్ సమక్షంలో తిరిగి కాంగ్రెస్‌లో చేరారు. మరోవైపు కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉన్న గిరిజన బెల్ట్‌లోని గోండియా స్థానం నుంచి అసెంబ్లీ ఎన్నికల్లో గోపాల్‌దాస్ పోటీ చేయవచ్చని తెలుస్తున్నది. 2019 మినహా 1952 నుంచి 12 సార్లు నిరంతరాయంగా ఈ స్థానాన్ని కాంగ్రెస్ దక్కించుకున్నది.

## భారీ వర్షాల ఎఫెక్ట్.. తాజ్‌మహల్ ప్రధాన డోమ్ వద్ద నీటి లీకేజీ

దేశ రాజధాని ఢిల్లీకి 250 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆగ్రాలో గత రెండు మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాలకు 17వ శతాబ్దపు అద్భుత కట్టడం, యునెస్కో ప్రపంచ వారసత్వ సంపద, ప్రపంచ ఏడు వింతల్లో ఒకటైన తాజ్ మహల్ ప్రధాన డోమ్ వద్ద వాటర్ లీక్ అవుతోంది తాజ్‌మహల్ ఆవరణలోని తోట కూడా వరద నీటిలో పూర్తిగా మునిగిపోయింది. గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలే ఇందుకు కారణమని అధికారులు తెలిపారు. అయితే ఈ నీటి లీకేజీ వల్ల ఎలాంటి నష్టం లేదని ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా తెలిపింది. నీటి లీకేజీలను, డోమ్ పరిస్థితిని డ్రోన్ కెమెరాల సాయంతో నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు పేర్కొంది. మరోవైపు తాజ్‌మహల్ ఆవరణలోని తోటను వరద ముంచెత్తిన దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

# గల్ఫ్ సంక్షేమ బోర్డు ఏర్పాటు

-మొదటిపేజీ తరువాయి

వినోద్ పాల్గొని, గల్ఫ్ బాధితులకు సంబంధించిన 5 అంశాల గురించి చర్చించారు.



గల్ఫ్ కార్మికుల సంక్షేమం గురించి అధ్యయనం చేయడానికి ప్రభుత్వం ఒక సలహా కమిటినీ ఏర్పాటు చేయాలని.. అందులో గల్ఫ్ ప్రభావిత ప్రాంత ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నాయకులను సభ్యులుగా నియమించి, వారి కోసం జీవో విడుదల చేయాలని సూచించారు. హైదరాబాద్ ప్రజా భవన్‌లో ప్రతి మంగళవారం , శుక్రవారం ప్రజావాణిలో గల్ఫ్ కార్మికుల కోసం "ప్రవాసి ప్రజావాణి" నిర్వహిస్తే బాగుంటుందని సూచించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... ప్రస్తుతం నిర్వహిస్తున్న ప్రజావాణిలో ఈ నెల 20 వ తేదీ నుంచి గల్ఫ్ కోసం ప్రత్యేక కౌంటర్ ప్రారంభిస్తామని తెలిపారు.

గురుకుల పాఠశాలలు, కళాశాల్లో గల్ఫ్ కార్మికుల పిల్లలకు.. వీటిలో చదవాలని అనుకునే వారికి 100 శాతం అడ్మిషన్ ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 7 డిసెంబర్ 2023 నుంచి గల్ఫ్ దేశాల్లో మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ. 5 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇచ్చేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. గతంలో చనిపోయిన వారి కుటుంబాలకు మానవతా దృక్పథంతో లక్ష రూపాయల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని ఎన్ఆర్ఐ సెల్ సూచించింది. దీనిని తెలంగాణ ఏర్పడిన రోజు జూన్ 2 ,2014 లేదా ఏరోజు తీసుకుంటే బాగుంటుందనే దానిపై చర్చించారు.

ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్య నేతలు పలు సలహాలు, సూచనలు చేశారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ... ఇప్పటికే తన వేములవాడ నియోజకవర్గానికి చెందిన గల్ఫ్‌లో మృతి చెందిన రెండు కుటుంబాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో సీఎంఆర్ఎఫ్ నుంచి వారికి ఎక్స్‌గ్రేషియా అందజేశామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. రైతు భీమా మాదిరి గల్ఫ్ భీమా ఉండాలని సూచించారు. అనంతరం పలువురు ఎమ్మెల్యేలు మాట్లాడుతూ.. ఈ మధ్యకాలంలో సింగపూర్ , మలేషియా కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. టీపీసీసీ ఎన్ఆర్ఐ కన్వీనర్ ఇమిగ్రేషన్ 1982 యాక్ట్‌లో గల్ఫ్ దేశాల్లో 18 దేశాలు ఉంటాయని అందులో సింగపూర్ లాంటి దేశాలు కూడా గల్ఫ్ కిందకు వస్తాయని గుర్తుచేశారు. తెలంగాణలో 150 ట్రెడ్ లైసెన్స్ మ్యాన్ పవర్ ఎక్స్‌పోర్ట్ కంపెనీలు ఉన్నాయని సెట్విన్, టాంటం, న్యాక్ లాంటి వాటిపై ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. ఏజెన్సీల పేరుతో మోసం జరుగుతుందని.. అలా జరగకుండా కఠినంగా వ్యవహరించాలని అన్నారు. గల్ఫ్ కార్మికులు చనిపోతే శవం రావడానికి వారం రోజులకు పైగా పడుతుందని.. 48 గంటల్లో చనిపోయిన వ్యక్తి మృతదేహం తెలంగాణకు వచ్చేలా చూడాలని తెలిపారు.

దేశంలో బెస్ట్ గల్ఫ్ పాలసీ కేరళ రాష్ట్రంలో ఉందని అక్కడ ఉన్న దానిని స్టడీ చేయాలని సూచించారు. కేరళలో జీడీపీ ప్రధానంగా గల్ఫ్ కార్మికుల ద్వారా వస్తోందని తెలంగాణ రాష్ట్రంలో కూడా జీడీపీ గల్ఫ్ కార్మికుల ద్వారా అభివృద్ధి జరగాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు డాక్టర్ సంజయ్, రేకులపల్లి భూపతి రెడ్డి , కెఆర్ నాగరాజు , మేడిపల్లి సత్యం, వాకిటి శ్రీహరి ముదిరాజ్ ,సీడ్స్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి, మినరల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్ కాంగ్రెస్ పార్టీ నేతలు వెలిచాల రాజేందర్ రావు , వినయ్ రెడ్డి ఎన్ఆర్ఐ సెల్ చైర్మన్ వినోద్ , తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల కడుపు కొట్టడానికి సీఎం అయ్యావా?

-మొదటిపేజీ తరువాయి

హైకోర్టు తీర్పు తర్వాత కాంగ్రెస్‌లో భయం మొదలైందని తెలిపారు. ఫిరాయింపులపై స్పీకర్‌ను కలిసి సుప్రీం కోర్టు తీర్పులను సైతం ఉటంకిస్తూ పిర్యాదు చేశామని చెప్పారు. దానం నాగేందర్, తెల్లం వెంకట్రావ్, కడియం శ్రీహరి మీద డిస్ క్వాలిఫై పిటిషన్ వేసింది కౌశిక్ రెడ్డి అని గుర్తుచేశారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున హైకోర్టు జస్టిస్‌కు కృతజ్ఞతలు చెబుతున్నామన్నారు.పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను రాళ్లతో కొట్టి చంపండి, చావు డప్పులు కొట్టండి అని నాడు రేవంత్ రెడ్డి మాట్లాడారని కేటీఆర్ అన్నారు. కానీ హైకోర్టు తీర్పు వచ్చిన రోజు అరికెపూడి గాంధీని పీయేసీ చైర్మన్‌గా నియమిస్తూ ప్రకటన చేశారని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతూ ఎలా నియమిస్తారని అని ప్రశ్నిస్తే, పోలీసుల అండతో ఎమ్మెల్యే ఇంటిపై దాడికి దిగారని మండిపడ్డారు. ఈ రకమైన గుండాగిరి పదేళ్లలో ఎప్పుడూ లేదని తెలిపారు. ఫ్యాక్షన్ సినిమాలు తలపించేలా దాడులు చేశారని అన్నారు. రేపు జరగకూడనిది జరిగితే, ఎవరు బాధ్యత వహిస్తారు అని ప్రశ్నించారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఏ పార్టీలో ఉన్నారో ఇప్పటికైనా చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.గ్యారెంటీలు అమలు చేయాలని అడిగితే ఇలాంటి హైడ్రామాలు చేస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. పైశాచిక ఆనందం కోసం ఇదంతా రేవంత్ చేస్తున్నాడని అన్నారు. కానీ ఇవన్నీ తిరిగి రేవంత్‌కు తిరిగి చుట్టుకుంటాయని అన్నారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని స్పష్టం చేశారు. పాడి కౌశిక్ రెడ్డిని హౌస్ అరెస్ట్ చేసి, పోలీసులే దాడి చేయించారని కేటీఆర్ అన్నారు. దాడి జరిగినప్పుడు ఇక్కడ విధుల్లో విఫలమైన పోలీసులను సస్పెండ్ చేయాలని డీజీపీని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అరెస్ట్ చేసి, అర్ధరాత్రి వరకు తిప్పితే, తెలంగాణ ప్రజలు మొత్తం తమ వెంట నిలిచారని అన్నారు. ముఖ్యమంత్రి సొంత జిల్లాలోనే తెలంగాణ ప్రజల పౌరుషం చాటారని అన్నారు. నిన్న మమ్మల్ని హౌస్ అరెస్ట్ చేసి, గాంధీకి రక్షణ కల్పించారని అన్నారు. అదే గాంధీని హౌస్ అరెస్ట్ చేస్తే ఇలాంటి సంఘటనలు జరిగేవి కావని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో పదేళ్లలో శాంతి భద్రతలు అద్భుతంగా నిర్వహించామని కేటీఆర్ అన్నారు. హైదరాబాద్‌లో ఉన్న ప్రజలు అందరూ మా వారే అని స్పష్టం చేశారు. ప్రాంతీయతత్వం మీద దాడులు గతంలో లేవు, ఇప్పుడు ఉండవని తెలిపారు బీఆర్ఎస్ పార్టీకి హైదరాబాద్ ప్రజలు అండగా నిలిచారని, రేవంత్ కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్‌లో ఎందుకు చేరావని అరికెపూడి గాంధీని నిలదీశారు. దిక్కుమాలిన ఖంఅ పదవి కోసం ఇలాంటి మాటలు మాట్లాడేందుకు సిగ్గు ఉండాలని విమర్శించారు.



ఆ ఇండ్లు పేదవాళ్లవి, దివ్యాంగులవి అనే సోయి లేకుండా ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే పదిహేను రోజుల క్రితం ఇళ్లను కూల్చారని విమర్శించారు. దివ్యాంగులనే ఇంగితజ్ఞానం లేకుండా వారి నివాసాల పైకి బుల్డోజర్లను పంపించి కూల్చేశారన్నారు. పాలమూరు బిడ్డల ఆశీర్వాదంతో సీఎంను అయ్యానని చెబుతున్న రేవంత్ రెడ్డి అదే పాలమూరు బిడ్డల కడుపు కొడుతున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

పేదలు ప్రభుత్వ స్థలంలో ఇళ్లు కట్టుకుంటే కేసీఆర్ 58, 59 జీవో కింద రెగ్యులరైజ్ చేశారని, పేదవాళ్లకు లక్షల పట్టాలు అందించామన్నారు. కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాత్రం పేదల ఇళ్లను కూల్చేసిందన్నారు. రేవంత్ రెడ్డికి సంస్కారం ఉంటే... పేదల పట్ల ప్రేమ ఉంటే... వెంటనే 75 మందికి డబుల్ బెడ్రూం ఇళ్లు కట్టించాలని డిమాండ్ చేశారు

హైకోర్టు తీర్పు వచ్చిన రోజు అరికెపుడి గాంధీని పీఏసీ చైర్మన్ గా నియమిస్తూ ప్రకటన చేశారు.ప్రజాస్వామ్య విలువలు తుంగలో తొక్కుతూ ఎలా చేస్తారు అని ప్రశ్నిస్తే పోలీసుల అండతో ఎమ్మెల్యే ఇంటి మీద దాడికి దిగారు.ఈ రకమైన గుండాగిరి పదేళ్లలో ఎప్పుడు లేదు.ఫ్యాక్షన్ సినిమాలు తలపించేలా వచ్చారు.శాతగాని ముఖ్యమంత్రి వల్లనే ఇదంతా జరుగుతుంది. రేపు జరగరానిది జరిగితే ఎవరు భాధ్యత వహిస్తారు. ముఖ్యమంత్రి ఎక్కడ ఉన్నాడో తెలియదు. పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఇప్పటికైన చెప్పాలి ఏ పార్టీలో ఉన్నారో. గ్యారెంటీలు అమలు చేయాలని అడిగితే ఇలాంటి హైడ్రామాలు చేస్తున్నారు. నీలాంటి పనికిమాలిన ముఖ్యమంత్రులను చూశాం. పైశాచిక ఆనందం కోసమే ఇదంతా రేవంత్ చేస్తున్నాడు. ఇవన్నీ తిరిగి రేవంత్ కి తిరిగి చుట్టుకుంటాయి. అధికారం ఎవరికి శాశ్వతం కాదు. దాడి జరిగినప్పుడు ఇక్కడ విధుల్లో విఫలం అయిన పోలీసులను సస్పెండ్ చేయాలని డిజిపి ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. మా ఎమ్మెల్యేలను అరెస్ట్ చేసి అర్ధరాత్రి వరకు తిప్పితే తెలంగాణ ప్రజలు మొత్తం మా వెంట నిలిచారు.ముఖ్యమంత్రి సొంత జిల్లాలోనే తెలంగాణ ప్రజల పౌరుషం చాటారు. నిన్న మముల్ని హౌజ్ అరెస్ట్ చేసి గాంధీని రక్షణ కల్పించారు. గాంధీని హౌజ్ అరెస్ట్ చేస్తే ఇలాంటి సంఘటనలు జరిగేవి కావు కాదు. హైదరాబాద్ లో పదేళ్లలో శాంతి భద్రతలు అద్భుతంగా మెయింటైన్ చేసామని అన్నారు. హైదరాబాద్ లో ఉన్న ప్రజలు అందరు మా వారే. ప్రాంతీయతత్వం మీద దాడులు గతంలో లేవు ఇప్పుడు ఉండవు. బీఆర్ఎస్ పార్టీకి హైదరాబాద్ ప్రజలు అండగా నిలిచారని రేవంత్ కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నారు. కాంగ్రెస్ లో ఎందుకు చేరినవ్ దిక్కుమాలిన పీఏసీ పదవి కోసం ఇలాంటి మాటలు మాట్లాడిన గాంధీకి సిగ్గుండాలి. ఒక్కసారి నియోజకవర్గ ప్రజలను అడిగితే గాంధీ ఏపార్టీలో ఉన్నాడో చెబుతారని అన్నారు.

# కేబినెట్ భేటీకి ముహూర్తం ఖరారు!

-మొదటిపేజీ తరువాయి

దీనికి చట్టబద్ధత కల్పించడానికి ఆర్డినెన్స్ ఇవ్వాలనే ఆలోచన చేస్తుంది రేవంత్ సర్కార్. దీంతో ఈ కేబినెట్‌లో ఆ అంశం పై నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది.

ఇక రైతుల సంక్షేమానికి సంబంధించి రేవంత్ సర్కార్ ప్రత్యేక ఫోకస్ చేయనుంది. రైతులకు మద్దతుగా చేపట్టిన రైతు భరోసా పథకంపై కేబినెట్‌లో కీలక చర్చ జరగనుంది. దీని అమలుకు సంబంధించి రోడ్ మ్యాప్ ఖరారు చేయనున్నట్లు సమాచారం. అలాగే, విద్యా రంగంలో సంస్కరణల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేయదలచిన విద్యా కమిషన్, రైతుల సమస్యలను పరిష్కరించేందుకు రైతు కమిషన్‌లపై కేబినెట్ లో చర్చ జరగనుంది.



### వరదలపై కేంద్ర సాయం కోసం తీర్మానం..

ఇటీవల సంభవించిన భారీ వర్షాలు, వరదలు రాష్ట్రంలోని పలు ప్రాంతాలను దెబ్బతీశాయి. ఆ వరదల వల్ల జరిగిన నష్టాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లడానికి, సహాయం కోరుతూ తీర్మానం చేసి పంపాలని కేబినెట్ యోచిస్తోంది. ఈ వరదలు పంటలను, దెబ్బతీసి ప్రజలకు తీవ్ర నష్టం కలిగించాయి. దీంతో కేబినెట్ తీర్మానం చేసి పంపాలని యోచిస్తున్నారు. ఈ సమావేశం ద్వారా పలు కీలక అంశాలపై నిర్ణయాలు తీసుకోబోతోంది రాష్ట్ర కేబినెట్. అయితే మంత్రి మండలి సమావేశానికి సంబంధించి అధికారిక ఎజెండా వస్తే మరింత క్లారిటీ రానుంది.

## హైడ్రా చట్టబద్ధమైనదే

-మొదటిపేజీ తరువాయి



చెప్పుకొచ్చారు. తెలంగాణ క్యాబినెట్ ఆమోదంతో హైడ్రాకు విశేషాధికారాలు కల్పిస్తూ ఆర్డినెన్స్ రాబోతున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన క్రేడాయ్ సమావేశంలో కమిషనర్ రంగనాథ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ.." తెలంగాణ ప్రభుత్వం జులై 19న జీవో 99 ద్వారా హైడ్రాను ఏర్పాటు చేసింది. హైడ్రాకు చట్టబద్ధత ఉందా, లేదా? అని ఇవాళ కొంతమంది ప్రశ్నిస్తున్నారు. దీనిపై కొంత మంది న్యాయస్థానాలకు సైతం వెళ్లారు. హైడ్రా చట్టబద్ధమైనదే. ఎగ్జిక్యూటివ్ రెజల్యూషన్ ద్వారా దీన్ని ఏర్పాటు చేశారు. ప్లానింగ్ కమిషన్, క్యాబినెట్ సెక్రటేరియెట్, లా కమిషన్, ఏసీబీ, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వంటివి ఎన్నో ఎగ్జిక్యూటివ్ రెజల్యూషన్ ద్వారానే ఏర్పాటయ్యాయి. అక్టోబర్ లోపు హైడ్రాకు చట్టబద్ధత కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకురాబోతుంది. హైడ్రాను చట్టబద్ధం చేసేందుకు తెలంగాణ సర్కార్ పని చేస్తుంది. త్వరలో క్యాబినెట్ ఆమోదంతో దీనికి విశేషాధికారాలు రానున్నాయి. వాల్టా, మున్సిపల్, జీహెచ్ఎంసీ, నీటిపారుదల చట్టాల్లోని విశేషాధికారాలు సైతం హైడ్రాకు వస్తాయి. ఆరు వారాల తర్వాత తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో హైడ్రా బిల్లు తీసుకురాబోతుంది. మున్సిపాలిటీలు, నీటిపారుదల, రెవెన్యూ శాఖలకు హైడ్రా సహకారంగా ఉంటుంది. గ్రే హౌండ్స్, టాస్క్ ఫోర్స్ తరహాలోనే హైడ్రా పని చేస్తుంది" అని చెప్పారు.

## విద్యుత్ రంగంలో దేశానికే తెలంగాణ ఆదర్శం

-మొదటిపేజీ తరువాయి

పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష లతో పాటు విస్తృతంగా పర్యటించారు.జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బృందాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ నంది మేడారం హెలిప్యాడ్ వద్ద ఘనంగా స్వాగతం పలికారు.మేడారం వద్ద 33/11 కేవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు, కట్కెనపల్లి గ్రామంలోని 33/11 కేవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు.

అనంతరం ధర్మారం, వెల్గటూరు, గొల్లపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి పాల్గొన్నారు.అనంతరం మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో ప్రభుత్వ విప్ అడ్లూరు లక్ష్మణ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, గత పాలకులు సృష్టించిన అపోహలను పటాపంచలు చేస్తూ రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నామని తెలిపారు.2030 నాటికి ఉండే విద్యుత్ డిమాండ్ ను అంచనా వేస్తూ దాని సాధన దిశగా గ్రీన్ పవర్, సోలార్ పవర్, ఫ్లోటింగ్ సోలార్, పంప్ స్టోరేజ్ ఎనర్జీ మొదలగు రంగాలలో దాదాపు 20 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పాదన లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పైలట్ ప్రాజెక్టు కింద కొన్ని గ్రామాలను ఎంపిక చేసి, ఆ గ్రామాలలోని రైతుల మోటార్లకు పూర్తి స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వ ఖర్చుతో సోలార్ పంపు సెట్లను ఏర్పాటు చేయబోతున్నామని ఉప ముఖ్యమంత్రి ప్రకటించారు. రైతులకు పంటలతో పాటు విద్యుత్తు తో కూడా ఆదాయం సమకూరే విధంగా చర్యలు తీసుకుంటా మని అన్నారు. ప్రభుత్వ విప్ అభ్యర్థన మేరకు మేడారం గ్రామంలో పూర్తి స్థాయిలో రైతులకు సోలార్ పంపు సెట్లు ఏర్పాటు చేస్తామని అన్నారు .రాష్ట్రంలోనే కొన్ని ఆదర్శ గ్రామాలను ఎంపిక చేసుకుని ప్రతి ఇంటికి సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. పవర్ అంశంలో దేశానికి తెలంగాణను మోడల్ గా తీర్చిదిద్దుతామని అన్నారు. ప్రజల భావోద్వేగాలను అర్థం చేసుకొని రామగుండంలో సూపర్ క్రిటికల్ టెక్నాలజీతో 800 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయించిందని, త్వరలోనే ఈ ప్రాజెక్టుకు భూమి పూజ నిర్వహిస్తామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు.ధర్మారంలో ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని 2 నూతన సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని అన్నారు. దశాబ్ది కాలం పైగా పెండింగ్ లో ఉన్న ఎల్లంపల్లి నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రభుత్వం పరిష్కారం చూపించడం సంతోషంగా ఉందని అన్నారు.ప్రాజెక్టుల నిర్మాణానికి భూములు ఇచ్చిన భూ నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత కల్పించింద ని, రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ ఉన్న భూసేకరణ నిధులను చెల్లించడానికి ప్రాధాన్యత కల్పిస్తున్నామని అన్నారు.రెండు లక్షల రుణమాఫీ కింద అతి తక్కువ సమయంలో 18 వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో జమ చేసామని అన్నారు. రైతులకు ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల వరకు పూర్తి స్థాయిలో రుణమాఫీ చేసేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. పంటల బీమా పథకం క్రింద రైతుల పక్షాన ప్రీమియం ప్రజా ప్రభుత్వమే చెల్లిస్తుందని అన్నారు.

పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణానికి బడ్జెట్ లో నిధులు కేటాయించామని , సర్వే పనులు పూర్తి చేసిన తరువాత నిర్మాణ పనులు ప్రారంభిస్తామని అన్నారు. పాలకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు సైతం త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. మండల వాగు ఎల్లంపల్లి లిఫ్ట్ సంబంధించి సబ్ స్టేషన్ నిర్మిస్తే వేల ఎకరాల నీరు పారుతుందని అందిన ప్రతిపాదనల మేరకు సబ్ స్టేషన్ ను వెంటనే మంజూరు చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. మన రాష్ట్ర సీఎం, పరిశ్రమల శాఖ మంత్రి అమెరికా, కొరియా దేశాలలో పర్యటించి దాదాపు 36 వేల కోట్ల పెట్టుబడుల ఎంఓయూ కుదుర్చుకోవడం జరిగిందని, దీనివల్ల స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గంలో 25 ఎకరాల స్థలంలో సమీకృత గురుకుల భవన నిర్మాణాన్ని త్వరలో మంజూరు చేస్తామని అన్నారు. రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ10 సంవత్సరాల పాటు పెండింగ్ లో ఉన్న ఎల్లంపల్లి నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోసం మంత్రుల వెంబడి తిరిగి 18 కోట్లు సాధించడంలో ప్రభుత్వ విప్ కృషి ప్రశంసనీయమని మంత్రి తెలిపారు.

టేయిల్ ఎండ్ ప్రాంతాలకు సాగునీరు అందించేందుకు పత్తిపాక రిజర్వాయర్ ఏర్పాటు ద్వారా మంథని పెద్దపెల్లి , రామగుండం, ధర్మపురి నియోజకవర్గాలు సాగునీరు స్థిరీకరణ అవుతుందనే ఉద్దేశంతో సాగునీటి మంత్రి గారికి ప్రతిపాదనలు సమర్పించి, ప్రస్తుత బడ్జెట్ కేటాయింపుల్లో నిధులు కేటాయించామని, సర్వే పనులు పూర్తి చేసిన తర్వాత ప్రతిపాదనలు రూపొందిస్తామని మంత్రి తెలిపారు. గడిచిన 9 నెలల కాలంలో ఒక్కటి తర్వాత ఒక్కటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రాజు ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షల పెంపు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా వంటి కార్యక్రమాలను అమలు చేశామని అన్నారు.

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం 2 లక్షల రూపాయల రుణమాఫీ ప్రక్రియ చేస్తున్నామని, సాంకేతిక పరమైన ఇబ్బందుల వల్ల కొంతమంది రైతులకు రుణమాఫీ కాకపోతే వాటిని పరిష్కరించి, అర్హులైన రైతులందరికీ రుణమాఫీ పథకం అమలు చేస్తామని అన్నారు. ఎల్లంపల్లి భూ నిర్వాసితుల సమస్యల సంబంధించి 18 సంవత్సరాలు నిండిన వారికి పరిహారం అందించే అంశంలో ఆర్డిఓ, కలెక్టర్ గారిచే నివేదిక తప్పించుకొని చర్యలు తీసుకుంటామని అన్నారు. 800 మెగావాట్ల నూతన విద్యుత్ ప్లాంట్ నిర్మాణానికి మంజూరు చేసామని అన్నారు.×ప్రభుత్వ విప్ అడ్లూరు లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గతంలో ఇచ్చిన హామీ మేరకు ఎల్లంపల్లి భూ నిర్వాసతుల సమస్య పరిష్కారం దిశగా చేగ్యాం గ్రామంలో 126 ఇండ్లు కోల్పోయిన బాధిత కుటుంబాలకు ప్రజా ప్రభుత్వం 18 కోట్ల రూపాయలను మంజూరు చేసిందని అన్నారు. పెండింగ్ భూ నిర్వాసితుల సమస్య ప్రతిపాదనలు కలెక్టర్ ద్వారా తెప్పించుకొని మరో 7 కోట్ల నిధులను కూడా మంజూరు చేయాలని ప్రభుత్వ విప్ కోరారు. ధర్మారం మండలంలో ఐటిఐ లేదా పాలిటెక్నిక్ కళాశాల మంజూరు చేయాలని ప్రభుత్వ విప్ విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా బొమ్మిరెడ్డిపల్లి గ్రామం దగ్గర కొత్తపల్లి కాల్వ పెండింగ్ పనులు మరో 7 కోట్ల రూపాయలు మంజూరు చేస్తే పూర్తవుతాయని , దీని వల్ల దాదాపు 10 వేల రైతులకు ప్రయోజనం చేకూరుతుందని, వారి ఆయకట్టు స్థిరీకరణ చెందుతుందని, ఈ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ప్రభుత్వ విప్ ఉపముఖ్య మంత్రిని కోరారు.

## సంపాదకీయం

# పతనం అంచున ప్రజాస్వామ్యం!


ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజలే ఎన్నుకొనే ప్రభుత్వ విధానాన్ని (డెమక్రసీ ఈజ్ - బై ది పీపుల్, ఫర్ ది పీపుల్, ఆఫ్ ది పీపుల్) ప్రజాస్వామ్యంగా నిర్వచిస్తాం. ప్రజాస్వామ్యమే విశ్వ శాంతికి, సమసమాజ స్థాపనకు పట్టు కొమ్మగా పని చేస్తుందని ప్రపంచ దేశాలతో పాటు ఐరాస కూడా నమ్మింది. దీనిని దృష్టిలో పెట్టుకొని 08 నవంబర్ 2007న జరిగిన ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో తీసుకున్న తీర్మానం ప్రకారం 20వ 'తొలి ప్రజాస్వామ్య పరిరక్షణ సదస్సు'కు గుర్తుగా 2008 నుంచి ప్రతి ఏట 15 సెప్టెంబర్‌న ప్రపంచ దేశాలు "అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినోత్సవం (ఇంటర్నేషనల్ డే ఆఫ్ డెమక్రసీ)" పాటించడం ఆనవాయితీగా మారింది. ప్రజాస్వామ్య విలువలను పాటించిన దేశాల్లోనే శాంతి నెలకొని ఉందని, ప్రపంచ శాంతి గొడుగు నీడన మాత్రమే విశ్వ మానవాళి సురక్షితంగా మనగలుగుతుందని ఐరాస నమ్మడమే కాకుండా ప్రజాస్వామ్య పునరుద్ధరణ, నూతనంగా ప్రజాస్వామ్యాలను నెలకొల్పడం జరగాలని గట్టిగా ప్రచారం చేయడానికి అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినోత్సవ వేదికలు ఉపయోగపడాలని భావిస్తున్నది. ప్రజాస్వామ్య విలువలను అవగాహన పరచడానికి ఐరాస ప్రధాన కార్యాలయంతో పాటు పలు దేశాల్లో సదస్సులు, చర్చలు, సమావేశాలు, సామాజిక మాద్యమాల ద్వారా ప్రచారాలు చేయడం జరుగుతున్నాయి. ప్రజాస్వామ్యానికి, మానవ హక్కులకు విడదీయరాని సంబంధం ఉన్నది. ప్రజాస్వామ్యం నీడన సంపూర్ణ స్వేచ్ఛ, తమకు నచ్చిన పాలకులను ఓటు అనే ఆయుధంతో ఎన్నుకోవడం, నిష్పాక్షిక ప్రజాపాలన, అసమానతల తొలగింపు, సమన్యాయం, సమ గౌరవం, శాంతియుత సహజీవనం లాంటి ఉత్తమ ఫలాలు ప్రతి ఒక్కరికి లభిస్తాయి. ప్రజాస్వామ్యం కొరవడితే రాక్షస పాలన బుసకొడుతూ, మానవ హక్కులు మంటగలుస్తాయి. ప్రజాస్వామ్యం ఓ నది వలె ప్రవహిస్తూ, పలు సుడులు/ఎత్తు పల్లాలు/వంకలు దాటుతూ చివరకు ప్రశాంత ప్రజా సంక్షేమ మహాసాగరంలోనే కలుస్తుంది. దేశవాసులు తమ ప్రభుత్వాలను ఎంపిక చేసుకోవడం, తమ సంక్షేమానికి తామే దారులు వేసుకోవడం జరుగుతుంది. బాధ్యతతో కూడిన స్వేచ్ఛను అందించేదే అసలైన ప్రజాస్వామ్యం అనబడుతుంది. ప్రపంచ దేశాల్లోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారతం విశ్వ మానవాళికి ఉదాహరణగా సగర్వంగా నిబ్బరంగా నిలుస్తున్నది. అత్యధిక ఓటర్లు తమ పాలకులను స్వేచ్ఛగా ఎన్నుకోవడానికి ఓటు హక్కు కల్పించబడింది. ప్రజాస్వామ్య విలువల పతనం, అవినీతి, బంధుప్రీతి, లంచగొండితనం, ఓటర్ల బలహీనతలను ఆసరాగా తీసుకొని ఓటును కొనుక్కోవడం లాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగుతున్నప్పటికీ భారతంలో ప్రజాస్వామ్యం సాఫీగానే కొనసాగుతున్నది. ఇండియాలో బహుపార్టీల ఎన్నికల వ్యవస్థ, ఎన్నికల రూపంలో అధికారాల బదిలీతో నూతన ప్రభుత్వాల స్థాపన, పత్రికగా స్వేచ్ఛ, స్వతంత్ర న్యాయ వ్యవస్థ, రాజ్యాంగ విలువతో ప్రజా రక్షణ, సమాఖ్య భావనలు లాంటి ఉత్తమ లక్షణాలతో ప్రజాస్వామ్యం నెలకొని ఉన్నది. 'వి-డెమ్ డెమక్రసీ నివేదిక - 2023' ప్రకారం ఎలక్టోరల్ డెమక్రసీ ఇండెక్స్‌లో ఇండియా 108వ స్థానంలో ఉండడం విచారకరం. ఈ సూచిక ప్రకారం డెన్మార్క్, స్వీడెన్, నార్వే, స్విట్జర్లాండ్, ఇస్టోనియా, బెల్జియమ్, ఐర్లాండ్, కోస్టా రికా, ఫిన్‌లాండ్ దేశాసలు తొలి 10 స్థానాల్లో నిలిచాయి. ఎకానమిస్ట్ నివేదిక ప్రకారం అత్యుత్తమ ప్రజాస్వామ్య సూచిక కలిగిన దేశాలుగా నార్వే, న్యూజిలాండ్, ఫిన్‌లాండ్, స్వీడెన్, ఐస్‌లాండ్, డెన్మార్క్, ఐర్లాండ్, థైవాన్, ఆస్ట్రేలియా, స్విట్జర్లాండ్, యురూగ్వే, జర్మనీలు తొలి 10 స్థానాల్లో నిలిచాయి. డెమక్రసీ ఇండెక్స్ జాబితాలోని 166 దేశాల్లో ఇండియాకు 46వ స్థానం దక్కడం జరిగింది. 'ప్రపంచ సంతోష సూచిక-2023'లో భారతానికి 126వ స్థానం దక్కడం, 'ఎకనమిక్ ఫ్రీడమ్ సూచిక-2023'లో 131వ స్థానంలో నిలవడం ప్రజాస్వామ్య దేశంగా మనకు కొంత అసంతృప్తికి కారణం అవుతున్నది. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా నిలుస్తున్న భారతంలో పలు సవాళ్ళు ప్రజాస్వామ్య విలువలను పలుచబరుస్తున్నాయి. ప్రభుత్వాల అసమర్థ పాలనలు, బలహీన పడిన వ్యవస్థలు, కనీస వసతుల లేమి, అసమర్థ ప్రజా పంపిణీ వ్యవస్థలు, అవినీతి, లంచగొండితనం, అసమర్థ పాలకులు, అసాంఘీక శక్తుల అరాచకాలు, సామాజిక/ఆర్థిక అసమానతల పెరుగుదల, కులాల కుంపట్లు, మతాల మంటలు, ఓటు బ్యాంకు రాక్షస క్రీడలు, అధికార దుర్వినియోగాలు, జవాబుదారీతనం కొరవడడం, రాజకీయ అస్థిరతలు, నిర్ణయాధికారాల్లో మందగమనం, పేదరిక సంక్షోభం, అశ్రిత పక్షపాతాలు, సత్వర న్యాయం దొరక్కపోవడం, వారసత్వ రాజకీయాలు, రాజ్యాంగం పట్ల నిరాదరణలు, అవిద్య/నిరక్షరాస్యత లాంటివి ప్రజాస్వామ్యానికి పట్టిన చెదలుగా భావించాలి. నేడు భారతానికి బలం, బలహీనత కూడా ప్రజాస్వామ్యమే అవుతున్నది. ప్రజాస్వామ్యా విలువలను ధన/కండ బలంతో తూట్లు పొడవడం సర్వసాధారణం అయ్యింది. యువ భారతంలో నెలకొన్న నిరుద్యోగ సమస్య కూడా ప్రజాస్వామ్య పరిరక్షణకు విఘాతంగా నిలుస్తున్నది. పేదరికం, నిరక్షరాస్యత పెరిగితే ప్రజాస్వామ్య గొడుగుకు చిల్లులు పడడం పెరుగుతున్నది. భారత లిఖితపూర్వక రాజ్యాంగానికి తూట్లు పొడిచే గుంట నక్కలు రాజ్యమేలడానికి ప్రయత్నిస్తున్నాయి, కొంత వరకు సఫలం కూడా అవుతున్నాయి. నేటి డిజిటల్ యుగ భారతంలో యువ నైపుణ్య శక్తిని ఏకీకృతం చేస్తూ, ఓటుతోనే సురాజ్య పాలనలకు జవాబు చెబుతూ, అక్రమార్కుల గుండెల్లో భయాన్ని పుట్టిస్తూ, మనదైన ప్రజాస్వామ్య విలువలను పునరుద్ధరణ చేద్దాం. ప్రజాస్వామ్య భరతమాత కోవెలలో 140కి పైగా భారతీయులు శాంతి సహజీవనాలతో జీవిస్తూ ప్రపంచానికే సంతోష శాంతి కపోతాన్ని పరిచయం చేద్దాం.

# తొలి తెలుగు టాకీ చిత్రానికి 93 ఏళ్లు




తెలుగు తొలి టాకీ చిత్రం భక్త ప్రహ్లాద విడుదలై తొమ్మిది దశాబ్దాలు అయింది. తెలుగునాట పౌరాణిక నాటకాల ప్రభావం ఎక్కువగా ఉండటంతో సురభి బృందం ప్రదర్శిస్తున్న 'భక్తప్రహ్లాద' నాటక బృందంతో 1931లో తొలి టాకీ చిత్రంగా నిర్మించారు. హిందీలో తొలి టాకీ 'ఆలం ఆరా' అర్దేషిర్ ఇరానీ తీశారు. ఆయనకు తెలుగులో, తమిళంలోనూ కూడా చిత్రాలు నిర్మించాలని కోరిక కలిగింది. హెచ్.ఎమ్.రెడ్డి తెలుగువాడు గనక తెలుగు 'భక్తప్రహ్లాద'ను , తమిళ 'కాళిదాసు'ని ఆయనకు అప్పగించారు. ధర్మవరం రామకృష్ణమాచార్యులు రచించిన "భక్త ప్రహ్లాద" నాటకాన్ని సురభి నాటక సమాజం వారు వేస్తుండేవారు. ఆ నాటక సమాజం వారిని బొంబాయి పిలిపించి, వారితో చర్చించి, సినిమా ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు. 'భక్త ప్రహ్లాద' చిత్రం హెచ్.ఎం. రెడ్డి దర్శకత్వంలో, వల్లూరు వెంకటసుబ్బారావు హిరణ్య కశిపుడిగా నటించారు. తర్వాత ఈయన 'మునిపల్లె సుబ్బయ్య'గా పిలవబడ్డారు. సురభి సమాజంలో అత్యధిక పారితోషికం తీసుకునే వి.వి. సుబ్బారావు హెచ్.ఎం. రెడ్డి హిరణ్యకశిపునిగా నటించేందుకు ఒప్పించారు. ఆనాటి రంస్థల ప్రముఖుడు పి.ఎస్.ఆర్. ఆంజనేయులు ఈ చిత్రం రూపకల్పనలో సహకరించారు. అలాగే 'భక్త ప్రహ్లాద' చిత్రంలో లీలావతి పాత్రను అనువజ్ఞురాలైన సురభి కమలాబాయి పోషించారు. తెలుగు తెర తొలి కథానాయికగా కమలాబాయి ఎంతో గుర్తింపు తెచ్చు కున్నారు.టైటిల్ పాత్రను సురభి కళాకారులైన రాములమ్మ, రంగారావుల ఏకైక సంతానమైన మాస్టర్ కృష్ణారావు పోషించారు. కృష్ణారావుకు ఇదే తొలి, చివరి సినిమా కూడా. ఇంద్రునిగా దొరస్వామి నాయుడు, బ్రహ్మగానూ, చండామార్కుల్లో ఒకనిగానూ చిత్రపు నరసింహారావు నటించారు. ప్రహ్లాదుని సహాధ్యాయి అయిన ఓ మొద్దబ్బాయిగా తర్వాతి కాలంలో దర్శకునిగా మారిన ఎల్.వి.ప్రసాద్ నటించారు. ఎల్.వి.ప్రసాద్ మొట్టమొదటి తమిళ టాకీ కాళిదాసులో కూడా నటించారు. హెచ్.ఆర్.పద్మనాభశాస్త్రి, సంగీతంబీ … .చందాల కేశవదాసు, గీత రచన… గోవర్ధన్ భాయి పటేల్, ఛాయాగ్రహణం…భారత్ మూవీ టోన్, నిర్మాణ సంస్థగా 108 నిమిషాల నిడివి గల చిత్రం సెప్టెంబర్ 15, 1931న విడుదల అయింది. ఆ రోజులలో నటీనటులంతా దాదాపు 20 గంటలు పనిచేస్తుండేవారు. రోజు మొత్తం మీద ఏ మూడు నాలుగు గంటలో వారికి విశ్రాంతి దొరికేది. కమలాభాయి ఆచిత్రంలో నటించడానికి ముందు మాట్లాడుకున్న పారితోషికం (500) రూపాయలు కాగా, అవి ఆమె ఖర్చులకే అక్కడ సరిపోయాయి. ఆవిడ అవస్థ చూసి చిత్ర నిర్మాత కమలాబాయికి ప్రత్యేకంగా వెయ్యి నూట పదహార్లు, రైలు ఖర్చులు ఇచ్చి పంపించారు. ఒరిజినల్ 'భక్త ప్రహ్లాద' నాటకంలోని పద్యాలు, పాటలు ఉపయోగించు కోవడమే కాకుండా చందాల కేశవదాసు ఈ చిత్రం కోసం పాటలను, దర్శకులు హెచ్.ఎం. రెడ్డి ప్రత్యేకంగా రాయించారు. 'పరితాప భారంబు భరియింప తగునా, తనయా ఇటులను తగదుర పలుక' పాటలను కమలాభాయి పైన, 'భీకరమగు నా ప్రతాపంబునకు భీతిలేక అటు చూసేదవా' అనే పాటను వల్లూరు వెంకట సుబ్బారావుపై చిత్రీకరించారు. ఈ పాటలను రాసిన చందాల కేశవదాసు తొలి గీత రచయితగా తెలుగు చలన చరిత్రలో స్థానం సంపాదించు కున్నారు. అలా నిర్మిత మైన భక్తప్రహ్లాద తొలి తెలుగు టాకీ చిత్రం సెప్టెంబర్ 15, 1931న విడుదలైనది. అప్పుడు చిత్ర నిర్మాణ వ్యయం 20వేల రూపాయలు. చిత్రం సంపూర్ణ విజయవంత మయ్యింది. 1942 లో కూడా ఇదే పేరుతో తెలుగులో సినిమాల వచ్చింది. 1942 లో శోభనాచల ప్రొడక్షన్స్ వారు చిత్రపు నారాయణరావు దర్శకత్వంలో ఈ సినిమాను నిర్మించారు. అది తెలుగులో వచ్చిన రెండవ చిత్రం. మరింత ఆధునిక సాంకేతిక విలువలతో కూడుకుని ఉంది. వేమూరి గగ్గయ్య, గరికపాటి వరలక్ష్మి, రాజేశ్వరి, నారాయణ రావులు ప్రధాన పాత్రలు పోషించారు. భక్త ప్రహ్లాద 1967 లో చిత్రపు నారాయణ మూర్తి దర్శకత్వంలో వచ్చిన మూడవ సినిమాలో హిరణ్య కశిపుడిగా ఎస్.వి. రంగారావు, ప్రహ్లాదుడిగా రోజారమణి, ప్రహ్లాదుడి తల్లిగా అంజలీ దేవి నటించారు.

# ఇంజినీర్లకు స్ఫూర్తి ప్రదాత





నేడు మన దేశం సుభిక్షంగా పంట, పొలాలతో… వరద ముంపులేని ప్రాంతాలతో తులతూగడానికి కారణం ఓ మహామనిషి కృషి. ఊళ్లకు ఊళ్లనే తన గర్భంలో కలిపేసుకునే ఉగ్ర గంగను ఆపిన మహా శక్తివంతు డాయన. ఏడుకొండల వాడా… ఎక్కడున్నావయ్యా.. అంటూ అలసిసొలసిన భక్తునికి వేంకటేశుని పాదాల చెంతకు వెళ్లే అతి తేలికైన దారిని చూపించిన మహామేధావి. ఆయనే సుప్రసిద్ధ ఇంజనీర్, పండితుడు, ప్రముఖ అధికారి, మోక్షగుండం విశ్వేశ్వరయ్య. మూడు దశాబ్దాల క్రితం మోక్షగుండం నుంచి ఆయన కుటుంబీకులు మైసూరుకు వలస పోయినా, వారి జన్మస్థలి నామధేయ మైన మోక్షగుండం మాత్రం వారి వెన్నంటే వెళ్లి, మోక్షగుండం వారి ఇంటిపేరు అయింది. మోక్షగుండం గౌరవార్థం, ఆయన పుట్టిన రోజుని ఇంజనీర్ల దినోత్సవముగా జరుపుతారు. మోక్ష గుండం విశ్వేశ్వరయ్య (సెప్టెంబర్ 15, 1861 ు ఏప్రిల్ 12, 1962), గొప్ప ఇంజనీరు, పండితుడు, రాజనీతిజ్ఞుడు. 1912 నుండి 1919 వరకు మైసూర్ దివాన్‌గా పనిచేశారు. 1955లో ఆయనకు భారత దేశపు అత్యున్నత పురస్కారమైన "భారతరత్న" లభించింది. ప్రజలకు చేసిన సేవలకు గాను బ్రిటిష్ ప్రభుత్వం తరపున "ఐదవ కింగ్ జార్జి నైట్ కమాండర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ఇండియన్ ఎంపైర్" బిరుదునిచ్చి సత్కరించారు.

విశ్వేశ్వరయ్య 1861, సెప్టెంబరు 15న బెంగుళూరు నగరానికి 60 మైళ్ళ దూరంలోగల చిక్క బళ్ళాపూర్ తాలూకా, ముద్దెన హళ్ళి అనే గ్రామంలో జన్మించాడు. అతను తల్లిదండ్రులు మోక్షగుండం శ్రీనివాస శాస్త్రి, వెంకట లక్ష్మమ్మ. వీరి పూర్వీకులు ఆంధ్ర ప్రదేశ్, ప్రకాశం జిల్లా లోని మోక్షగుండం గ్రామానికి చెందిన వారు. మూడు శతాబ్దాల కిందట వారు మైసూరు రాష్ట్రానికి వలస వెళ్ళినా తెలుగు మాట్లాడ గలిగే వారు. ఆయన తండ్రి సంస్కృత పండితుడు, హిందూ ధర్మశాస్త్ర పారంగతుడే కాక ఆయుర్వేద వైద్యుడు కూడా. 12 ఏళ్ల ప్రాయంలో తండ్రిని పోగొట్టుకుని, విశ్వేశ్వరయ్య, తన ప్రాథమిక విద్యను బెంగళూరులోని చిక్బల్లాపూర్‌లో పూర్తి చేశారు. 1881 సంవత్సరంలో మద్రాసు యూనివర్శిటీ నుంచి బీఏ పట్టా పొందారు. పూనేలోని కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో ఇంజనీరింగ్ పూర్తి చేశారు. తరువాత తన 23వ యేట బొంబాయి ప్రజా పనుల శాఖలో అసిస్టెంట్ ఇంజనీరుగా చేరగా, అనంతరం భారత నీటి పారుదల కమిషను చేర వలసినదిగా ఆహ్వానం వచ్చింది. 1906-1907 మధ్య కాలంలో ఆయనను భారత ప్రభుత్వం యెమెన్ లోని ఆడెన్ కి పంపించి అక్కడి నీటి పారుదల వ్యవస్థనూ, మురికి కాలువల వ్యవస్థను రూపకల్పన చేయమని కోరగా, నిర్దేశించిన పథకం ప్రకారం అక్కడ మంచి ప్రాజెక్టు విజయ వంతంగా పూర్తి చేశారాయన. మైసూర్ చాంబర్ ఆఫ్ కామర్స్, 1917లో బెంగుళూరులో ప్రభుత్వ ఇంజనీరింగు కాలేజి, మైసూరు విశ్వవిద్యాలయం నెలకొల్పటంలో, తిరుమల తిరుపతి ఘాట్ రోడ్డు ఏర్పాటులో, హైదరాబాదులోని పత్తర్‌గట్టి నిర్మాణానికి డిజైన్లో ప్రధాన పాత్ర ఉంది. దేశంలోనే తొలిసారిగా 1903లో ఆటోమేటిక్ ఫ్లడ్ గేట్ల పద్ధతిని కనుగొన్నారు. ఈ సూత్రం విజయవంతం కావడంతో దేశంలో పలుచోట్ల ఇదే తరహా పద్ధతిని ప్రవేశ పెట్టారు. రిజర్వాయిర్‌లో భారీగా చేరే నీటిని నిలువ వుంచగలిగే సదుపాయంతో పాటు డ్యామ్‌కు ఎటువంటి హాని తల పెట్టకుండా చూడటంలో ఈ ఫ్లడ్ గేట్లు ఎంతగానో ఉపయోగ పడ్డాయి. 1908లో మూసి నదికి వరద రావడంతో హైదరాబాద్ నగరం ప్రమాదంలో చిక్కు కోగా హైదరాబాద్ ను వరద ముప్పు నుంచి రక్షించేందుకు అప్పటి నిజాం నవాబు, విశ్వేశ్వర్యను ఆహ్వానించి పరిష్కారం వెతకాలని కోరటంతో పటిష్టమైన నగర మురుగునీటి పారుదల పథకాన్ని రూపొందించారు. ఆ మూసీపై రిజర్వాయర్ నిర్మాణంలో హైదరాబాద్ నగరానికి వరద ప్రమాదం తప్పింది. విశాఖ పట్నం రేవును సముద్రపు కోత నుండి రక్షించే వ్యవస్థను రూపొందించడం లోనూ విశ్వేశ్వరయ్య పాత్ర ఉంది. ఆయన సలహా మేరకే గండిపేట్, హిమాయత్ సాగర్ జంట జలాశయాలను నిర్మించారు. మూసీ నుంచి తరలివచ్చే వరదకు అక్కడే అడ్డుకట్ట పడింది. ఈ జలాశయాల్లో నిల్వచేసిన నీళ్లే హైదరాబాదీల దాహార్తిని తీరుస్తున్నాయి. 1911లో కంపేనియన్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ఇండియన్ ఎంపైర్ గా నియమితుడయ్యాడు. 1927-1955 వరకు టాటా స్టీల్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్‌గా సేవలందించారు. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక 1955లో భారత దేశపు అత్యున్నత పురస్కారం భారతరత్న ప్రధానం చేశారు. లండన్ లోని ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సివిల్ ఇంజనీర్ గా బెంగుళూరు లోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అతనుకు గౌరవ సభ్యత్వం, భారతదేశం లోని ఎనిమిది విశ్వ విద్యాలయాలు గౌరవ డాక్టరేట్లతో సత్కరించాయి. నిండు నూరేళ్లు జీవించిన విశ్వేశ్వరయ్య… 1962 ఏప్రిల్ 14న ఆయన తుదిశ్వాస విడిచారు. ఆయన పేరు మీద భారతదేశమంతా ఎన్నో విద్యా సంస్థలున్నాయి. విశ్వేశ్వరయ్యకు విద్యారంగం, ఇంజనీరింగ్ తదితర రంగాలలో విశేషమైన గుర్తింపు లభించింది. ఆయన జన్మశతి సంవత్సరంలో బెంగుళూరులో విశ్వేశ్వరయ్య పారిశ్రామిక, సాంకేతిక ప్రదర్శనశాల నెలకొల్ప బడింది. భారత దేశంలోనే అతిపెద్దదైన కృష్ణా నదిపై నిర్మించిన "కృష్ణరాజ సాగర్" నిర్మాణ సమయంలో ఛీఫ్ ఇంజనీర్‌గా పనిచేశారు. దేశంలో చాలా డ్యామ్‌లు నిర్మించారు. ఆయన స్వస్థలంలో విశ్వేశ్వరయ్య మెమోరియల్ ట్రస్టు వారు ఒక స్మారక చిహ్నాన్ని నిర్మించారు. ఇందులో అతను సాధించిన పతకాలు, బిరుదులు, అతను వాడిన కళ్ళద్దాలు, కప్పులు, వెబ్ స్టర్ డిక్షనరీ, అతను విజిటింగు కార్డును ముద్రించే పరికరం లాంటి వస్తువులు ప్రదర్శనకు ఉంచారు. తాను నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి జాతి గర్వించే ఎన్నో సాంకేతిక కట్టడాలు అందించిన సర్ విశ్వేశ్వరయ్య ప్రతి ఇంజనీర్‌కు స్ఫూర్తిదాత. ఆ స్ఫూర్తి తోనే శాస్త్ర సాంకేతిక, నిర్మాణ, రవాణా రంగాల్లో పురోభివృద్ధి సాధిస్తోంది. ఏడాదికి లక్షల మంది ఇంజనీర్లు తయారవు తున్నారు. ఆయా విభాగాల్లో శిక్షణ ఇవ్వడానికి పలు యూనివర్సిటీలు సేవలు అందిస్తున్నాయి. తల్లి దండ్రులు తమ పిల్లలు వైద్యుడు, ఇంజనీరు కావాలని ఆకాంక్షిస్తున్నారు. ఇంతటి ప్రాచుర్యం కలిగిన ఈ విద్య కోసం పోటీ పడి చదువు తున్నారు. ఇంజనీరింగ్ సీట్ల కోసం విద్యార్థులు అహో రాత్రులు కష్టపడు తున్నారు. ఇంజనీరింగ్ విద్య పూర్తికాక ముందే నేడు స్వ, విదేశీ కంపెనీల క్యాంపస్ ఎంపికల పేరుతో ఉద్యోగాల్లోకి తీసుకుంటున్నారు. వేల నుంచి లక్షల వరకు వేతనాల చెల్లిస్తున్నారు. గతంలో ఎంతో ఆదరణ చూరగొన్న సివిల్ ఇంజనీరింగ్ ప్రభుత్వ రంగంలో అవినీతిలో కూరుకు పోయిందనే ఆరోపణలున్నాయి. ఇదే ప్రయివేటు సెక్టార్‌లో ప్రతిభలో కూడిన కాసుల గల గలల కొలమానంగా మారింది. ప్రభుత్వ ఆధీనంలో అభివృద్ధిలో భాగంగా వేసిన రోడ్లు, కట్టిన భవనాలు, నిర్మించిన చెరువులు, ప్రాజెక్టులు, వేసిన పైపులైన్లు కూలిపోవడం, తెగిపోవడం, పగిలిపోవడం గమనిస్తూనే ఉన్నాం. కారణాలు ఏమైనప్పటికీ నాణ్యతకు ప్రతిభ తోడు కాకపోవడమే అని నిపుణులు అంటున్నారు. నాణ్యతకు రాజకీయం, అవినీతి అడ్డుగా నిలుస్తున్నాయని పలువురు అభిప్రాయ పడుతున్నారు. ఇంజనీరింగ్ రంగ పితామహాలు మోక్షగుండం విశ్వేశ్వరయ్య పుట్టిన రోజున జరుపుకునే ఇంజనీర్స్ డే సందర్భంగా సృజనాత్మకమైన వృత్తి నైపుణ్యాలతో పరిమితమైన వనరుల తోనే నాణ్యమైన పనులు నిర్వహించి మోక్షగుండం విశ్వేశ్వరయ్య, సర్ ఆర్థర్ కాటన్‌ల వలే ప్రజల మదిలో చిరకాలం నిలిచి పోయేందుకు ప్రతీ ఇంజనీర్ కృషి చేయాల్సిన అవసరం అనివార్యంగా ఉంది.

# గణనాథుని పూజలో పాల్గొన్న కౌన్సిలర్ స్వాతి అమరేందర్ రెడ్డి





**తుర్కయంజాల్,సెప్టెంబర్ 14( శాసనసభ )** నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని వాడవాడలా విఘ్నేశ్వరుడు విశేష పూజలందుకుంటున్నారు. తుర్క యంజాల్ మున్సిపాలిటీ మునుగనూర్ గ్రామం లోని అంజనాపూరి కాలనీ,ప్రగతి నగర్,న్యూ వేద విద్య నగర్ కాలనీలలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలలో నిర్వహించిన వినాయక పూజలో కౌన్సిలర్ వేముల స్వాతి అమరేందర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. బ్యాంక్ డైరెక్టర్ దోమలపల్లి అంజయ్య,నక్క రమేష్ గౌడ్,గుత్తా వెంకట్ రెడ్డి,వాసు,నర్సింహా, కాలనీల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి,నాగు నాయక్,షెటర్జీ,పాండు రంగయ్య,రామిరెడ్డి,మరియు కాలనీ సభ్యులు యువకులు దేవ ,రాజు, యాదగిరి, రామకృష్ణ, శ్రీనివాస్ రెడ్డి,రత్నం, మహేందర్ గౌడ్, వెంకట్ రెడ్డి,అశోక్ నాయక్, నాగరాజు,చిన్న తదితరులు పాల్గొన్నారు....

# బదిలీపై వెళుతున్న ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులకు ఆత్మీయ సన్మానం




**చింతపల్లి, సెప్టెంబర్ 14 శాసనసభ న్యూస్ ప్రతినిధి** చింతపల్లి తెలంగాణ ఆదర్శ పాఠశాలలో గత కొన్ని సంవత్సరాలుగా విధులు నిర్వహించి, శనివారం బదిలీపై వెళు తున్న ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ రైసు నిస్సా బేగం తో పాటు పనిచేసినటువంటి ఉపాధ్యాయులు ఎల్లమ్మ బదిలీపై వెళ్తున్న సందర్భంలో ఆదర్శ పాఠశాలలో వీడ్కోలు సమావేశం మండల విద్యాధికారి గురువారం సమక్షంలో నిర్వహించడం జరిగింది. విద్యార్థులు, ఆదర్శ పాఠశాల వసతి గృహ సిబ్బంది, ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి గురువారావు మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులకు బదిలీ సహజమని బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు పాఠశాలకు ఎనలేని సేవలు చేశారని, మంచి ఫలితాలు తీసుకొచ్చారని వారి సేవలను కొనియాడారు. గత కొన్ని సంవత్సరాలుగా పాఠశాలలో పనిచేసి పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల నమోదు విషయంలో బాధ్యతగా విధులు నిర్వర్తించారని కొనియాడారు. బదిలీపై వెళ్లిన నూతన పాఠశాలలో కూడా రెట్టింపు ఉత్సాహంతో పని చేయాలని అన్నారు. అనంతరం బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు శాలువాలతో సత్కరించారు.అదేవిధంగా పాఠశాలకు వచ్చిన నూతన ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు పుష్పగుచ్చాలనిచ్చి శాలువాలతో సన్మానించి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయ బృందం, ప్రిన్సిపల్ రైసున్నిసాబేగం, శ్రీనివాస్, సురేష్, సుధీర్,శ్రీను, ఆంజనేయులు, సునీల్ ,యతీష్ కుమార్, గౌతమ్, రామ్ చందర్ జి, డోలతి, సృజన, గిరిజ, ఉమ, ఉషారాణి, శశిరేఖ, కవిత, కార్యక్రమంలో విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా తుర్కయంజాల్





**అభివృద్ధి పనులకు శంకుస్థాపన లు.**

తుర్కయంజాల్, సెప్టెంబర్ 14: (శాసనసభ ) తుర్కయంజాల్ మున్సిపాలిటీ ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ లోని 7వార్డు,13, 24 వ వార్డులలో సుమారు 12 కోట్ల రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనులకు రోడ్ రవాణా కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాం రెడ్డి, చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రాం రెడ్డి, వైస్ చైర్ పర్సన్ ల తో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ లో ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అనంతరం 24వ వార్డులో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమం లో టెస్కాబ్ వైస్ చైర్మన్ కొత్త కుర్మా సత్తయ్య,మున్సిపాలిటీ కమిషనర్ అమరెందర్ రెడ్డి, డిఈ సత్యనారాయణ, టిపిసిసి సభ్యులు,




కౌన్సిలర్ కాకుమాను సునీల్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కౌన్సిలర్ కొత్త కుర్మా మంగమ్మ శివకుమార్, కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కోసికే ఐలయ్య,కౌన్సిలర్లు, కుంట ఉదయశ్రీ గోపాల్ రెడ్డి, మర్రి మాధవి మహేందర్ రెడ్డి, మేతరి అనురాధ దర్శన్, పులగురం కీర్తన విజయానంద రెడ్డి, గుండా భాగ్యమ్మ ధనరాజ్, రేవెల్లి హరిత యాదగిరి, నారని కవిత శేఖర్ గౌడ్, నాయకులు వంగెటి గోపాల్ రెడ్డి, బొక్క వంశీధర్ రెడ్డి, కాలనీ వాసులు, మున్సిపల్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## యాచారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీచేసిన జిల్లా కలెక్టర్ శశాంక




**యాచారం, సెప్టెంబర్ 14 శాసనసభ న్యూస్ ప్రతినిధి** శనివారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యాచారం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను జిల్లా కలెక్టర్ శశాంక ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆసుపత్రిలోని వివిధ వార్డులను సందర్శించి అక్కడి రోగులకు అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్ లో చేపడుతున్న పరీక్షల వివరాలను మందుల ఫార్మసీని పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వైరల్ జ్వరాలు ప్రబలుతున్న ఈ సమయంలో ప్రజలకు డాక్టర్లు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సరైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. స్థానికంగా ఉన్న సమస్యలను ప్రజలు కలెక్టర్ గారి దృష్టికి తీసుకు వచ్చి పరిష్కరించాలని కోరగా, కలెక్టర్ స్పందిస్తూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని స్థానిక ఆర్డీవోని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంత్ రెడ్డి, తహసీల్దార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో యువకుడు మృతి



**చింతపల్లి, సెప్టెంబర్ 14 శాసనసభ న్యూస్ ప్రతినిధి** చింతపల్లి మండలం కిష్టరాయిని పల్లి గ్రామంలో విద్యుత్ షాక్ తో యువకుడు మృతి చెందిన సంఘటన శనివారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కిష్టరాయినిపల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహం వద్ద ఇదే గ్రామానికి చెందిన కారింగు వర్ధన్(21) విద్యుత్ లైట్లు ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తుండగా పక్కనే ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఉన్న మెట్లకు విద్యుత్ సరఫరా కావడంతో ప్రమాదవశాత్తు ఇనుప మెట్లను తాకడంతో విద్యుత్ షాక్ గురై కింద పడ్డాడు. చికిత్స నిమిత్తం స్థానికులు మర్రిగూడ లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

## మర్యాదపూర్వకంగా సీతక్కను కలిసిన బోసు పల్లి వీరేశ్



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 14 శాసనసభ న్యూస్ ప్రతినిధి** పెద్ద అంబర్ పేట్ తారా కన్వెన్షన్ హాల్లో శనివారం జరిగిన పంచాయతీరాజ్ డిప్లమా ఇంజనీర్ల సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) ను తెలంగాణ ఉద్యమ కారుడు ఇబ్రహీంపట్నం ఉప్పరిగూడ గ్రామానికి చెందిన బోసుపల్లి వీరేశ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి ఉద్యమకారుల సమస్యలను వివరించారు.

## పరివార్ హౌస్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే.


**విని యోగదారులకు నాణ్యమైన ఆహారం, సరసమైన ధరలకు అందించాలి**



**తుర్క యంజాల్, సెప్టెంబర్ 14(శాసన సభ ):** యువత స్వయం ఉపాధితో ఎదగాలి అని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగా రెడ్డి అన్నారు. శనివారం తుర్క యంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని కమ్మ గూడ లోని సాగర్ ప్రధాన రహదారి లో నూతనంగా ఏర్పాటుచేసిన పరివార్ హౌస్ ను తెలంగాణ రోడ్డు రవాణా అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాం రెడ్డి తో కలసి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగా రెడ్డి ప్రారంభించారు.హొటల్ నిర్వహకులు ఎ. నరేంద్ర రెడ్డి,పి. వేణు గోపాల్,ఎ. శివ కుమార్,వై. అనిల్ కుమార్ లకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం వారు ఎమ్మెల్యేని శాలువా తో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన ఆహారం సరసమైన ధరలకు అందించి ప్రజల మెప్పు పొందాలని ఆకాంక్షించారు.టె స్కాబ్ వైస్ చైర్మన్ కొత్త కుర్మ సత్తయ్య, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత హిసేవ " పోస్టర్ ఆవిష్కరణ

**స్వచ్ఛత హి సేవ" కార్యక్రమంను విజయవంతం చేయాలి..ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగా రెడ్డి.**




తుర్కయంజాల్, సెప్టెంబర్ 14: (శాసనసభ : కేంద్ర ప్రభుత్వం స్వచ్ భారత్ మిషన్ లో భాగంగా నిర్వహిస్తున్న ఈ నెల 17 నుండి అక్టోబర్ 2 వ తేదీ వరకు, నిర్వహిస్తున్న "స్వచ్ఛత హి సేవ" కార్యక్రమ పోస్టర్ ను స్థానిక శాసనసభ్యులు మల్ రెడ్డి రంగా రెడ్డి మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల విధ్యార్థులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ"స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో ప్రజలు, అధికారులు, ప్రజా ప్రతినిధులు భాగస్వాములై స్వచ్ఛతకు ప్రాదాన్యత ఇవ్వాలన్నారు. "స్వచ్ఛత హి సేవ" కార్యక్రమం ప్రజలందరు విజయవంతం చేయాలని కోరారు. ప్రజలలో స్వచ్ఛత, పారిశుద్ధ్య నిర్వహణ కొరకు వివిధ అవగాహన కార్యక్రమాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు.. ఈ కార్యక్రమంలో రోడ్డు రవాణా కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాం రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రాం రెడ్డి,టెస్కాబ్ వైస్ చైర్మన్ కొత్త కుర్మా సత్తయ్య,మున్సిపాలిటీ కమిషనర్ అమరెందర్ రెడ్డి, డిఈ సత్యనారాయణ, టిపిసిసి సభ్యులు, కౌన్సిలర్ కాకుమాను సునీల్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కౌన్సిలర్ కొత్త కుర్మా మంగమ్మ శివకుమార్, కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కోసికే ఐలయ్య,కౌన్సిలర్లు, కుంట ఉదయశ్రీ గోపాల్ రెడ్డి, మర్రి మాధవి మహేందర్ రెడ్డి, మేతరి అనురాధ దర్శన్, పులగురం కీర్తన విజయానంద రెడ్డి, గుండా భాగ్యమ్మ ధనరాజ్, రేవెల్లి హరిత యాదగిరి, నారని కవిత శేఖర్ గౌడ్, నాయకులు వంగెటి గోపాల్ రెడ్డి, డాక్టర్ రగ్యానాయక్, రాజు నాయక్, భాస్కర్ నాయక్, బిక్కు నాయక్, వంశీధర్ రెడ్డి,మల్లెల బాలరాజ్,అధికారులు పాల్గొన్నారు.

## వర్తక సంఘం ఆధ్వర్యంలో మహాఅన్నదాన కార్యక్రమం



**చింతపల్లి, సెప్టెంబర్ 14 శాసనసభ న్యూస్ ప్రతినిధి** విఘ్నాలు తొలగి ప్రజలు సుభిక్షంగా ఉండాలని చింతపల్లి సాయి గణేష్ యూత్ అసోసియేషన్ వర్తక సంఘం కమిటీ సభ్యులు అన్నారు.చింతపల్లి మండల వ్యాప్తంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి.చింతపల్లి చౌరస్తా లలో వద్ద వర్తక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడి వద్ద కోమిరిశెట్టి వెంకటయ్య- చంద్రకళ , ఆకారపు శ్రీకాంత్ - సరిత ,చెట్లపల్లి హరిప్రసాద్ - స్వాతి దంపతులు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించి,భక్తులకు తీర్ద ప్రసాదాలు అందచేసారు.మహా అన్నప్రాసాద కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని, నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ఘనంగా జరుపుకోవాలని సూచించారు. ప్రజలందరూ భక్తి భావంతో పూజలు జరుపు కోవాలని కోరారు. అదేవిదంగా వినాయకచవితి ఉత్సవంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా శాంతియుత వాతావరణంలో ప్రజలంతా పూజలు చేసుకోవాలని అన్నారు. విఘ్నాలు తొలగించే వినాయకుడి కృప మండల ప్రజలందరిపై ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, పశు సంపద వృద్ధి చెందాలని, ప్రజలు ఆయురా రోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాయి గణేష్ యూత్ అసోసియేషన్ వర్తక సంఘం కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, ఇతరులు పాల్గొన్నారు.

## పంచాయతీరాజ్ డిప్లమా ఇంజనీర్ల సర్వసభ్య సమావేశం

**ముఖ్యఅతిథిగా హాజరైన పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క**



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 14 శాసనసభ న్యూస్** పెద్ద అంబర్పేట్ తార న్వెన్షన్ హాల్ లో జరిగిన తెలంగాణా రాష్ట్ర పంచాయతీ రాజ్ డిప్లమా ఇంజనీర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క. స్థానిక ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, రాష్ట్ర రోడ్డు డవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాం రెడ్డి, పంచాయతీ రాజ్ ఈ ఎన్ సి కనక రత్నం పంచాయతీ రాజ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# గ్రీన్ ఫార్మసిటీ భూ నిర్వాసితులకు కల్పించిన ప్లాట్లలేఅవుట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ శశాంక




**రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్, సెప్టెంబర్ 14 శాసనసభ న్యూస్ ప్రతినిధి** మహేశ్వరం నియోజక వర్గం, కందకూరు మండలంలో బెగరికంచ లోని గ్రీన్ ఫార్మసిటీ భూ నిర్వాసితుల కోసం ఏర్పాటు చేసిన లేఅవుట్లను శనివారం నాడు కలెక్టర్ శశాంక పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు గ్రీన్ ఫార్మసిటీలో భూములు కోల్పోయిన రైతులను అభివృద్ధిలో భాగస్వామం చేయుటకు, ఆర్థికంగా అభివృద్ధి చేకుర్చేందుకు తగిన చర్యలు తీసుకునేందుకు చేపడుతున్న పనులను పరిశీలించడం జరిగిందన్నారు. గ్రీన్ ఫార్మసిటీకి భూములు అందజేసిన లబ్దిదారులకు ఎకరానికి ఒక గుంట రూపంలో ప్లాట్లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం పనులను పరిశీలించిన కలెక్టర్ కందుకూరు మండలం బెగరికంచె గ్రామ పంచాయతీ ఆవరణలో 622 ఎకరాలలో అన్ని సదుపాయాలతో ఆధునిక హంగులతో అభివృద్ధి చేసిన ప్లాట్లు లబ్దిదారులకు కేటాయించడం జరుగుతుందని అన్నారు. రోడ్లు, విద్యుత్, డ్రైనేజీ అలాగే మౌలిక సదుపాయాలు త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు అందేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. లబ్ధిదారులకు డ్రా రూపంలో ప్లాట్లను కేటాయించడం జరుగుతుందన్నారు. ఈపనులను యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలన్నారు. ఈ పరిశీలనలో ఇబ్రహింపట్నం ఆర్డిఓ అనంత్ రెడ్డి, ఇంజనీరింగ్ అధికారులు, యాచారం మండలం ఎమ్మార్ ఓ, కందకూర్ ఎమ్మార్ ఓ సంబంధింత అధికారులు పాల్గొన్నారు.

# మదర్ డెయిరీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయకేతనం

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 14 శాసనసభ న్యూస్ ప్రతినిధి** రాష్ట్ర మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేతులమీదుగా ఎన్నికల ధృవ పత్రం అందుకున్న మండల జంగయ్య యాదవ్. రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం నుండి శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి ప్రత్యేక చొరవతో మొట్టమొదటిసారిగా ఎన్నికల్లో పోటీ చేసి విజయ దుందుభి మోగించిన మండలి జంగయ్య యాదవ్. తన ఎన్నికకు కృషి చేసి విజయం సాధించినందుకు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు తన సొంత మండల యాచారం మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు ను మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు.




# వడ్ల టెండర్లలో భారీ కుంభకోణం

**బిజెపి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పాయల్ శంకర్**

**నష్టాల్లో ఉన్న సివిల్ సప్లై కార్పొరేషన్ ను మరింత పాతాళంలోకి తొక్కే కుట్ర**

**దాదాపు రూ. 750 కోట్లకు పైగా స్వాహా చేసే ప్రయత్నం**


**సీబీఐ విచారణకు డిమాండ్**



**హైదరాబాద్ :** వడ్ల టెండర్లలో భారీ కుంభకోణం జరిగిందని బిజెపి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పాయల్ శంకర్ ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పిలిచిన దాదాపు 35 లక్షల టన్నుల వడ్ల టెండర్ లో పారదర్శకత లోపించిందని, ఇందులో దాదాపు రూ. 750 కోట్లకు పైగా కుంభకోణం జరిగినట్లు ఆయన అనుమానం వ్యక్తం చేశారు. టెండర్ల ప్రక్రియ నిర్వహించిన విధానమే ఈ అనుమానాలకు కారణమని ఆయన తెలిపారు. టెండర్ ప్రక్రియలో పాల్గొన్నవారికి వేలకోట్ల రూపాయల సామర్థ్యం ఉండాలని కండిషన్లు పెట్టి.. తమ అనుయాయులకు మాత్రమే అవకాశం దక్కేలా చేశారని ఆయన దుయ్యబట్టారు. ఎక్కువమంది బిడ్డింగ్ లో పాల్గొంటే వాళ్ల అక్రమాలకు అవకాశముండదని, కండిషన్లు పెట్టి చాలామంది మిల్లర్లు బిడ్డింగ్ లో పాల్గొనకుండా చేశారని శంకర్ అన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో పాయల్ శంకర్ మాట్లాడారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధులు సంగప్ప, విఠల్, బిజెపి సీనియర్ నాయకుడు మురళీధర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా.. రాష్ట్ర ప్రభుత్వం పారదర్శకంగా నిర్వహించాల్సిన వడ్ల కొనుగోలు టెండర్లను తక్కువధరకే బిడ్డర్లకు అప్పగించి, వేల కోట్ల రూపాయల అక్రమాలకు, అవతవకలకు కారణమైందని పాయల్ శంకర్ సంచలన వ్యాఖ్యలు చేశారు.90 రోజుల్లోగా 35 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లను రూ. 7,250 కోట్లు ప్రభుత్వ ఖజానాకు చెల్లించి, మిల్లర్ల దగ్గరి నుంచి తీసుకెళ్తామన్న బిడ్డర్లపై ఈరోజు ఇచ్చిన గడువు దాటిపోయినా, ప్రభుత్వం బిడ్డర్లకు కనీస ఫెనాల్టీ ఎందుకు వేయలేకపోయిందని పాయల్ శంకర్ ప్రశ్నించారు. అలాగే కట్టినటువంటి డిపాజిట్ ను ప్రభుత్వం ఎందుకు జప్తు చేయడం లేదని ప్రశ్నించారు.

మిల్లర్లంతా ప్రభుత్వం ఎంత ఖర్చుపెట్టి వడ్లు కొనుగోలు చేసిందో అంత వాళ్ల దగ్గరున్న స్టాక్ కు డబ్బు చెల్లిస్తామన్న కూడా ప్రభుత్వం ఆ అవకాశం ఇవ్వలేదని శంకర్ వెల్లడించారు. 35 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు టెండర్ పెడితే బిడ్డర్లు 90 రోజుల లోపల రూ. 7,245 కోట్లు బిడ్డర్లు ప్రభుత్వంకు చెల్లించి, వడ్లను తీసుకెళ్లాల్సి ఉండగా... కాని అలా జరగకుండా మిల్లర్ల దగ్గర నుంచి బిడ్డర్లు నేరుగా రూ. 2,230 డబ్బు చెల్లించమని బిడ్డర్లు మిల్లర్లపై ఒత్తిడి చేసి, కొందరు మిల్లర్ల దగ్గర ఇప్పటికే డబ్బులు వసూలు చేశారంటూ మండిపడ్డారు. అంటే.. క్వింటాలుకు రూ. 227 చొప్పున టన్నుకు రూ. 2,270 బిడ్డర్ మిల్లర్ దగ్గర నుంచి అదనంగా వసూలు చేసినట్లు సంచనల వ్యాఖ్యలు చేశారు. అయితే, ఈ అదనంగా వసూలు చేసిన ఈ డబ్బు ఎక్కడికి వెళ్లిందంటూ ప్రశ్నించారు. 2024-25 ఖరీఫ్ లో దాదాపు 75 లక్షల టన్నుల ధాన్యం వచ్చే అవకాశముందని, అందుకే గోదాంలను ఖాళీ చేసేందుకే టెండర్ల ద్వారా వడ్లు అమ్మినట్లు చెబుతున్న ప్రభుత్వం మాటల్లో చిత్తశుద్ధి లేదని పాయల్ శంకర్ అన్నారు. బిడ్డర్లు దక్కించుకున్నన వ్యక్తులు ఇప్పటి వరకు కనీసం 10 లక్షల టన్నుల ధాన్యం కూడా లిఫ్ట్ చేయలేదని, 2023-24 ఖరీఫ్ లో కొన్నటువంటి 30 లక్షల మెట్రిక్ టన్నుల స్టాక్, 2023-24 రబీ లో కొన్నటువంటి 40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వలతో గోదాంలు నిండుగా ఉన్నాయని చెప్పారు. మరి, త్వరలో రాబోయే 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఎక్కడ నిల్వ చేస్తారని ఆయన నిలదీశారు. ఒకవేళ బిడ్డర్లు వెంటనే మిల్లర్ల దగ్గర ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయకపోతే రాబోయే పంట మళ్లీ రోడ్డుపాలు అయ్యే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే గత సీజన్ లో వర్షానికి రోడ్లపై ఆరబోసిన ధాన్యం తడిచి రైతులు తీవ్రంగా నష్టపోయారని పాయల్ శంకర్ గుర్తు చేశారు. తేకాకుండా క్వింటాలుకు 2007 రూపాయల చొప్పున కొన్న బిడ్డరు.. ఈ సంవత్సరం కేంద్ర ప్రభుత్వం పెంచిన మద్దతు ధర, రాష్ట్ర ప్రభుత్వం ఇస్తానన్న బోనస్ తో కలిపి ధర పెరగనుండటంతో ఈ వడ్లనే రీసైక్లింగ్ చేసే ప్రమాదముందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఒకవేళ అదే జరిగితే అది మరో పెద్ద కుంభకోణానికి దారితీస్తుందని హెచ్చరించారు.ఇప్పటికే వేలకోట్ల నష్టాల్లో ఉన్న సివిల్ సప్లై కార్పొరేషన్ దాదాపు 55 వేల కోట్ల రూపాయల అప్పుల్లో కూరుకుపోయిందని ఆయన గుర్తుచేశారు. పారదర్శకత లేని ప్రభుత్వ నిర్ణయాలతో సివిల్ సప్లై కార్పొరేషన్ పూర్తిగా అధ:పాతాళానికి పోవడం ఖాయమని శంకర్ పేర్కొన్నారు.గత అసెంబ్లీ సమావేశాల్లో జరిగిన స్వల్పకాలిక చర్చలో భాగంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వ విధానాలతో సివిల్ సప్లై కార్పొరేషన్ ఉన్న అప్పులు, నష్టాలపై కార్పొరేషన్ అప్పుల్లో కూరుకుపోయి, నష్టాలు చవిచూసిందని బిజెపి ప్రభుత్వానికి స్పష్టంగా వివరించినప్పటికీ.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా గత బీఆర్ఎస్ పంథానే అవలంభించడం బాధాకరమని పాయల్ శంకర్ గుర్తుచేశారు. చత్తీస్ గఢ్ ప్రభుత్వం వడ్ల కొనుగోలు విషయంలో పారదర్శకత విధానాన్ని అధ్యయనం చేయమని, అదే విధానాన్ని తెలంగాణ రాష్ట్రంలోనూ కూడా అవలంభించాలని ఆయన డిమాండ్ చేశారు. తద్వారా అప్పుల్లో ఉన్నటువంటి కార్పొరేషన్ నష్టాల్లో ఉన్న కార్పొరేషన్ ను గట్టెక్కించగలిగే అవకాశం ఉందని చెప్తున్నప్పటికీ.. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం బిజెపి సూచనలను పెడచెవిన పెడుతోందని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరి మారకపోతే రాబోవు రోజుల్లో మరింత నష్టాలకు దారితీస్తుందని ఆయన హెచ్చరించారు. మరో నెలరోజుల్లో ఖరీఫ్ పంట చేతికొచ్చే అవకాశం ఉండటంతో గోదాములను ఖాళీ చేయాల్సి ఉందని సూచించారు. అంతేకాకుండా, కోట్లాది రూపాయల విలువైన వడ్లు సంబంధిత మిల్లర్లకు ఇచ్చినప్పుడు ఎటువంటి పూచికత్తు, బ్యాంకు గ్యారంటీ లేకుండా ప్రభుత్వ సొమ్ముతో కొన్న వడ్లను మిల్లర్లకు దారాధత్తం చేస్తున్నదంటూ ప్రభుత్వ తీరుపై శంకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ. 3 కోట్ల విలువ గల మిల్లర్ కు రూ. 30 కోట్ల విలువ కలిగిన వడ్లను ఇచ్చినప్పుడు సంబంధిత మిల్లర్ తిరిగి ప్రభుత్వానికి బియ్యం ఇయ్యనప్పుడు దానికి బాధ్యత ఎవరిదంటూ శంకర్ నిలదీశారు. లక్ష రూపాయల టెండర్ పెడితే సవాలక్ష కండిషన్లు పెట్టే ప్రభుత్వం వేలకోట్ల రూపాయల వడ్లను ప్రైవేటు వ్యక్తులకు ఇస్తున్నపుడు ఎటువంటి గ్యారంటీ లేకుండా ఆ వడ్లను కట్టబెట్టడం ప్రభుత్వ అసమర్థతేనని దుయ్యబట్టారు.ధాన్యం కొనుగోలు టెండర్లలో పాల్గొన్న బిడ్డర్లు ప్రభుత్వానికి చెల్లించాల్సిన 7,250 కోట్లు చెల్లించి, ధాన్యం తీసుకెళ్తే రాష్ట్ర ప్రభుత్వంపై ఇంతటి భారం పడేది కాదంటూ హితవు పలికారు. దీని కారణంగా నేడు ప్రభుత్వం రూ. 54 వేల కోట్లకు గాను సంవత్సరానికి రూ. 3 వేల నుంచి 4 వేల కోట్ల దాకా వడ్డీ చెల్లించాల్సిన పరిస్థితి ఎదురైందని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు రాష్ట్రంలో కొందరు బినామీలమీద, గుమాస్తాల మీద, లీజు మిల్లుల పేరుమీద లైసెన్సులు పొంది, తద్వారా కోట్ల రూపాయల వడ్లు తీసుకొని, ప్రభుత్వానికి ఎగ్గొట్టే ప్రయత్నం చేసినా, ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదంటూ పాయల్ శంకర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. వడ్లు కొనుగోలు చేసిన మిల్లర్ల ఆస్తుల విలువలు కేవలం లక్షల్లో ఉన్నప్పటికీ.. కోట్లాది రూపాయల సొమ్మును వారి నుంచి ఎలా రికవరీ చేస్తుందని శంకర్ నిలదీశారు.రాష్ట్రంలో వడ్ల కొనుగోలు టెండర్లలో జరిగినటువంటి అవకతవకలపై న్యాయనిపుణులతో లోతుగా చర్చించి, పార్టీ అనుమతితో గవర్నర్ దృష్టికి తీసుకెళ్లి ఫిర్యాదు చేస్తామని శంకర్ తెలిపారు. ఈ భారీ కుంభకోణంపై సీబీఐ, ఈడీకి ఫిర్యాదు చేయడానికి భారతీయ జనతా పార్టీ నిర్ణయం తీసుకుందని శంకర్ వెల్లడించారు.

## పట్నం పెద్ద చెరువులో మహిళ మృతదేహం లభ్యం



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 14 శాసనసభ న్యూస్ ప్రతినిధి** ఇబ్రహీంపట్నం పెద్ద చెరువులో మహిళ మృతదేహం లభించిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కప్పాటి మంజుల 48 ఇబ్రహీంపట్టణానికి చెందిన మహిళ లంగర్ హౌస్ మున్సిపల్ లో స్వీపర్ గా ఉద్యోగం చేస్తుంది. రెండు నెలలకింద తన భర్త పున్నయ్య అనారోగ్యంతో చనిపోయాడు. మృతి చెందిన మహిళకు ముగ్గురు కొడుకులు, మొదటి కొడుకు పేరు వినోద్ వయస్సు 28, మున్సిపల్ ఎంప్లాయ్, రెండో కొడుకు పేరు పవన్ వయసు 25, స్టూడెంట్, మూడవ కొడుకు పేరు తరుణ్ వయసు 20 బజాజ్ ఎలక్ట్రానిక్స్ ఎంప్లాయ్, అయితే వినోద్ కు ఆరు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. గత మూడు రోజుల క్రితం చిన్న చిన్న విషయాల్లో ఇంట్లో గొడవ జరగడంతో మంజుల మనస్థాపానికి గురై శుక్రవారం సాయంత్రం ఇబ్రహీంపట్నం చెరువులో దూకి ఆత్మహత్య చేసుకుంది. శనివారం నాడు చెరువులో నుండి మృతదేహాన్ని వెలికి తీయడం జరిగింది. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఇబ్రహీంపట్నం సిఐ సత్యనారాయణ తెలిపారు.

## ఇంటింటికి తిరిగి ఓట్ల సర్వే పారదర్శకంగా చేపట్టాలి

**కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గంట జగదీష్ యాదవ్**



**చింతపల్లి, సెప్టెంబర్ 14 శాసనసభ న్యూస్ ప్రతినిధి** చింతపల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అభ్యంతరాల ఓటర్ లిస్టులో అనేక సమస్యలు ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఘంట జగదీష్ యాదవ్ తన అభిప్రాయాన్ని మండల విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ పది సంవత్సరాల క్రితం చనిపోయిన వారి ఓట్లు ఇంకా తీసివేయలేదని, స్థానికంగా గ్రామంలో నివాసం లేని వారికి కూడా ఓట్లు ఉన్నాయని తెలిపారు. ఒక్కొక్కరికి రెండేసి ఓట్లు ప్రచురణ జరిగిందని తెలిపారు. ఈ మేరకు నిర్దిష్టమైన మార్గదర్శకాలను రూపొందించడానికి గ్రామపంచాయతీ బృందంతో సంబంధిత అధికారి సమావేశమై ఇంటింటికి ఓట్ల సర్వేచేస్తూ నిజమైన నిర్ధారణ చేసి నకిలీ ఓట్లను తొలగించాలన్నారు.

## నీళ్ల భానుగౌడ్ రెండోవార్డ్ కౌన్సిలర్ ఆధ్వర్యంలో మహా అన్నదానం


**సుమారు 1000 మంది భక్తులకు అన్న ప్రసాదాల వితరణ**





**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 14 శాసనసభ న్యూస్ ప్రతినిధి** బ్రదర్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలో గల ఆంగ్లిస్టు హైస్కూల్ ముందు ఏర్పాటుచేసిన గణనాథుని మండపం వద్ద గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నీళ్ల ఆండాలు- చెన్నయ్య, కుమారుడు నీళ్ల భాను గౌడ్ (మున్సిపల్ రెండో వార్డు కౌన్సిలర్) దంపతులు శనివారం సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ప్రజల ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి, విరివిగా పాడిపంటలు పండి వృత్తి, వ్యాపారాలు లాభ సాటిగా ఉండాలని కోరారు. అనంతరం సుమారు ఒక వెయ్యి మంది భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## భరత్ నగర్ వినాయక మండపం దగ్గర అన్నప్రసాద వితరణ



**శాసనసభ న్యూస్ కొండమల్లేపల్లి** స్థానిక కొండమల్లేపల్లి పట్టణం నందు హైదరాబాదులో భరత్ నగర్ కాలనీ నందు గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం సాయంత్రం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి అన్నప్రసాద విత్తరణ కి సహకరించిన దంపతులు చందా వెంకటేశ్వర్లు లలిత గార్లను ఘనంగా సన్మానించారు. ఇట్టి అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని కొండమల్లేపల్లి సిఐ ధనుంజయ గౌడ్ ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి ప్రారంభించారు. ప్రతి రోజు వినాయక మండపం వద్ద స్థానిక కాలనీలోని భక్తులు అందరూ పూజలో పాల్గొని భగవంతుని సన్నిధిలో భక్తి పాటలతో స్మరిస్తున్నారు. ఇట్టి కార్యక్రమం నందు స్థానిక సీఐ ధనుంజయ గౌడ్, ఎస్ఐ ముత్యాల రామమూర్తి, మాజీ జడ్పిటిసి సలహాదారు పసునూరు యుగంధర్ రెడ్డి, కేసాని లింగారెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు వేమన రెడ్డి, మాడుగుల యాదగిరి, ఊట్కూరి శ్రీనివాసరెడ్డి ,కర్నాటి శ్రీనివాస్, ఎర్రమాద గోవర్ధన్ రెడ్డి , కొడిధాల వెంకటయ్య, శ్రీనివాస్, కొరివి శ్రీనివాస్ చందా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మా సిఎం పనికి రాని వాడు అంటే నాలుక కోస్తం




**హైదరాబాద్ :** మా సిఎం పనికి రాని వాడు అంటే నాలుక కొస్తం ..కేటీఆర్ కానీ.. వాళ్ళ అయ్య కానీ ఎవరన్నా..నాలుక కోస్తమని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గా రెడ్డి హెచ్చరించారు.. శనివారం గాంధీ భవన్ లో మీడియా సంమావేశం లో మాట్లాడుతూ మా పార్టీ కార్యకర్తలను రెచ్చ కొట్టకండి హరీష్ రావు కి ఎలుగు బంటి కరించినట్టు ఉంది కేసీఆర్ కత్తితో పొడిస్తే.. రేవంత్ చూస్తూ ఊరుకోలేరు కదా..?సర్కార్ నీ కాపాడుకోవాల్సిన బాధ్యత రేవంత్ దే.. అందుకే ఎదురు దాడి చేస్తున్నారన్నారు.రాజకీయంగా ప్రత్యర్థి నన్ను కత్తితో పొడవటానికి వస్తె.. నేను ఊరుకోనని,తిరిగి ఎదురు దాడి చేస్తాం..అదే రాజనీతి అని అన్నారు. కేసీఆర్..రేవంత్ నీ పొడవడానికి వస్తె..చూస్తూ ఊరుకుం టారా అని ప్రశ్నించారు. ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత రేవంత్ సర్కార్ దే నన్నారు... మా పార్టీ కార్యకర్తలను రెచ్చ కొట్టకండి హరీష్ రావు కి ఎలుగు బంటి కరించినట్టు ఉంది కేసీఆర్ కత్తితో పొడిస్తే.. రేవంత్ చూస్తూ ఊరుకోలేరు కదా..?సర్కార్ నీ కాపాడుకోవాల్సిన బాధ్యత రేవంత్ దే.. అందుకే ఎదురు దాడి చేస్తున్నారు.. రేవంత్ చేసేది కరక్టే నని అన్నారు. కాంగ్రెస్ ఎంఎల్ఏ లు ఇంత చిల్లర చేయరు.. అనవసర రచ్చ బిఆర్ఎస్ చేస్తుంది హైదరాబాద్ ప్రజల మూడు కరాప్ చేశారు వినాయకుడి పూజలో చూడకుండా చేశారు బిఆర్ఎస్ ఎంఎల్ఏ లు లుఖైరతబాద్ వినాయకుడి నీ చూపించేవి టీవీ లు బిఆర్ఎస్ ఎంఎల్ఏ లు లొల్లి పెట్టీ ఖైరతాబాద్ వినాయకుణ్ణి ప్రజలు చూడకుండా చేశారు వినాయకుడి సేవలో పోలీసులు ఉన్నారు.హరీష్ రావు నీకు బుర్ర పని చేయడం లేదా రోడ్డుమీద కు కేసీఆర్ ఫ్యామిలీ వచ్చింది పోలీసులు.. పెండ్లాం పిల్లల వదిలేసి మండపాల్లో ఉన్నారు ఆంధ్ర ఎంఎల్ఏ లను పార్టీలోకి తీసుకున్నది మీరే..చేపల పులుసు తిన్నది మీరే.. ఆంధ్రోళ్ల కి టికెట్ ఇచ్చింది మీరే పవర్ పోయే సరికి నిద్ర పట్టడం లేదన్నారు. వాళ్లకు కళ్ళు తాగిన కోతి లెక్క ఉంది బిఆర్ఎస్ ఎంఎల్ఏ ల పద్ధతి. నేను వైఎస్ హయం లో కాంగ్రెస్ కండువా కప్పుకోలేదు ఎంఎల్ఏ లకు డైరెక్ట్ కండువా కప్పి న సంస్కృతి లేదు ఉమ్మడి రాష్ట్రంలోతెలంగాణ వచ్చిన తర్వాత నే మొదలైంది కండువాలు కప్పుడు2014 నుండి 2018 వరకు ఎంపీ లు నలుగురు.. 25 ఎంఎల్ఏ ..18 మంది ఎంఎల్ఏ లను పార్టీలో చేర్చుకుంది కేసీఆర్ . ఫిరాయింపులకు ఆజ్యం పోసిందే కేసీఆర్ కదా..? సిఎల్పీ ల విలీనం కూడా కేసిఆరే తెచ్చాడు కాంగ్రెస్ ఎంఎల్ఏ లను కలుపుకుని విలీనం చేసింది నువ్వే కదా?మీ మామ.. మీ నాన్న తెచ్చిన పాలసినే కదా..?ముందు మీ మామ..మీ నాన్న నీ అడగండి ముందు..నువ్వు తప్పు చేశావు అని అడగండి కేసీఆర్ సిఎం అయ్యాకా..రాజకీయాల్లో ఎథిక్స్ పోయాయిమీ రాజకీయం నువ్వు.. మా రాజకీయం మేము చేస్తున్నాంకేసీఆర్ .. కాంగ్రెస్ నీ వెన్నుపోటు పొడిచారుబీజేపీ డైరెక్షన్ లో... కాంగ్రెస్ కి వెన్నుపోటు పొడిచారు కేసీఆర్ నీతి మాలిన..నియమాలు లేని పాలన చేశారు కేసీఆర్. కేటీఆర్ పరిపాలన చేసింది తెలంగాణ లోభాష మాత్రం ఆంధ్ర భాష మాట్లాడుతున్నారుకే కసీఆర్ తాతలు విజయనగరం నుండి వలస వచ్చారుఅందుకే కేటీఆర్ కి ఆంధ్ర భాష వచ్చిందిహరీష్ రావు నీ ఎలుగు బంటి కరిచినట్టు ఉంది×రెండు రోజులుగా ఆయన దుంకుడు చూస్తుంటే ఎలుగు బంటి కరిచింది అనిపిస్తున్నదిలేకపోతే ఎలుగు బంటి నీ బిఆర్ఎస్ వాళ్ళు కరిచ్చినట్టు ఉంది కౌశిక్ రెడ్డి కి... ఉత్తమ్ కి ఏం సంబంధం బీజేపీ .. సందుల్లో దూరా లి అని.. వచ్చిందిరాజకీయం చేయడం తప్పితే బీజేపీ ఏం తెలుసుకౌశిక్ పంచాయతీ విషయంలో రేవంత్ ...ఉత్తమ్ కి క్లారిటీ ఉంది రెండు రోజులు టివి లో ఎంటర్టైన్మెంట్ ఇచ్చారు

# అరికెపూడి గాంధీ, సోదరుడు, కుమారుడిపై హత్యాయత్నం కేసు నమోదు



**హైదరాబాద్ :** హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి వ్యవహారంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీపై హత్యాయత్నం కేసు నమోదైంది. కౌశిక్‌రెడ్డి ఫిర్యాదుతో గచ్చిబౌలి పోలీసులు కేసు రిజిస్టర్ చేశారు. గాంధీ సోదరుడు, కుమారుడు పృథ్వీతోపాటు కార్పొరేటర్లు వెంకటేశ్ గౌడ్, శ్రీకాంత్‌లను నిందితులుగా చేర్చారు.ఈ నెల 12న కౌశిక్‌రెడ్డి నివాసంపై అరికెపూడి గాంధీ అనుచరులు దాడికి పాల్పడిన విషయం తెలిసిందే. సవాళ్లు, ప్రతిసవాళ్ల నేపథ్యంలో కౌశిక్ రెడ్డిని హౌస్ అరెస్టు అంటూ ఇంటికే పరిమితం చేసిన పోలీసులు.. కూకట్‌పల్లి నుంచి కొండాపూర్ దాక 9 కిలోమీటర్లు మందీమార్బలంతో అరికెపూడి బయల్దేరినా పోలీసులు చూడనట్టే ఉండిపోయారు. భారీ కాన్వాయ్‌తో కౌశిక్ ఇంటికి చేరిన గాంధీ.. తన అరుచరులతో కలిసి ఆయన నివాసంపై దాడికి పాల్పడ్డారు. టమాటాలు, గుడ్లు, రాళ్లతో విధ్వంసం సృష్టించారు. ఇంటి అద్దాలు పగులగొట్టారు. పూల కుండీలను ధ్వంసం చేశారు.కాగా, ఇదే వ్యవహారంలో ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ సహా 15 మంది ఆయన అనుచరులపై పోలీసులు వివిధ సెక్షన్ల కింద ఇప్పటికే రెండు వేర్వేరు ఎఫ్ఐఆర్‌లు నమోదుచేశారు. కౌశిక్‌రెడ్డితోపాటు గచ్చిబౌలి పోలీసులు సైతం ఎమ్మెల్యే గాంధీ, అతడి అనుచరులపై ఫిర్యాదులు చేయడంతో ఈ ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. దాడి, హత్యాయత్నం చేసినట్టు కౌశిక్‌రెడ్డి ఫిర్యాదు చేయగా, తమ విధులకు ఆటంకం కలిగించినట్టు గచ్చిబౌలి ఎస్ఐ మహేశ్‌కుమార్‌గౌడ్ సైతం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు రెండు వేర్వేరు ఫిర్యాదులపై గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్‌లో ఎమ్మెల్యే గాంధీ సహా 15 మందిపై వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదయ్యాయి.బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఫిర్యాదు మేరకు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీతోపాటు అతడి అనుచరులు ఉప్పలపాటి శ్రీకాంత్, బీ గౌతమ్‌గౌడ్, రాంపల్లి వెంకటేశ్, జీ రాములు, నరేశ్, మేల శివ, రాధిక, మంజుల, చంద్రికగౌడ్, రంగం నాగేందర్‌యాదవ్, డీ వెంకటేశ్ గౌడ్, అశ్రఫ్, రఘునాథ్‌రెడ్డి, మోహన్‌గౌడ్ తదితరులపై 109(1), 189, 191(2), 191(3), 132, 329, 333, 324(4), 324(5), 351(2), రెడ్‌విత్ 190 బీఎన్ఎస్ సెక్షన్ల కింద కేసులను నమోదు చేశారు.తమ విధులకు ఆటంకం కలిగించారంటూ గచ్చిబౌలి ఎస్ఐ మహేశ్‌కుమార్‌గౌడ్ ఫిర్యాదు మేరకు ఎమ్మెల్యే గాంధీ సహా 15 మందిపై 189, 191(2),191(3), 61, 132, 329,333, 324(4), 324(5), 351(2) రెడ్‌విత్ 190 బీఎన్ఎస్ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. దీంతో దాడికి పాల్పడిన గాంధీ, అతడి అనుచరులపై రెండు వేర్వేరు ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి.

# సిద్దిపేట పోలీస్ కన్వీన్షన్ హాల్‌లో ట్రెస్మా ఆధ్వర్యంలో గురు పూజత్సవ వేడుక

**హాజరైన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు**



**సిద్దిపేట :** సిద్దిపేట పోలీస్ కన్వీన్షన్ హాల్ లో ట్రెస్మా ఆధ్వర్యంలో గురు పూజత్సవ వేడుక కు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా కు ప్రత్యేకత ఉంది మీ ప్రయత్నం కృషి వల్లే పదవ తరగతి ఫలితాల్లో సిద్దిపేట అగ్రగామిగా ఉంది.ప్రభుత్వ. ప్రయివేటు పాఠశాలల చిత్తశుద్ధి మంచి ఫలితాలు వచ్చాయి. కొద్ది తేడాతో రెండవ స్థానంలో ఉన్నాము. సీఎం రేవంత్ ప్రసంగం చూసిన. ప్రభుత్వ ప్రయివేటు ఉపాధ్యాయుల మధ్య తేడా చూపుతూ చెప్పడం దురదృష్టకరం. ఉపాధ్యాయుల విషయం లో తేడా తగదు. ఇలా కించపరుస్తూ మాట్లాడటం సీఎం కు వివక్ష ఉండొద్దు అని సూచిస్తున్న జీతాలు తక్కువ ఉండచ్చు సామర్థ్యం విషయంలో ప్రయివేటు టీచర్లు బాగా ఉన్నారు. ప్రయివేట్ టీచర్లు సాలరీ లో మాత్రమే తేడా,కానీ సామర్థ్యం లో కాదు. ఒకరిని మెచ్చుకునే క్రమంలో ఒకరిని కించపరిచే వ్యాఖ్యలు సీఎం స్థాయి మనిషికి తగదు, ప్రభుత్వ పాఠశాల లను మెరుగు పరుచు కానీ ప్రయివేట్ పాఠశాల లపై చిన్న చూపు తగదు. ప్రయివేటు ఉపాధ్యాయుల గౌరవ ఏర్పాటు సంతోషం గురువుల మధ్య భేదం వద్దు. ప్రభుత్వ ప్రయివేటు ఉపాధ్యాయులు ఇద్దరి వృత్తి ఒక్కటే. ప్రభుత్వ. ప్రయివేట్ గురువు లెక్క శిష్యులు చూడరు తెలంగాణ వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే వారికంటే ప్రయివేట్ పాఠశాలల్లో విద్యా ర్థుల సంఖ్య అధికం ప్రయివేటు పాఠశాల మీద నమ్మకం ఉండే. ఇంగ్లీషు కూడా ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ఉంది పిల్లలను బాగా చదివించడమే ఒక ఆస్తి భావన తల్లిదండ్రులలో వచ్చింది. విద్య విషయం లో తల్లిదండ్రులు రాజీ పడడం లేదు. ప్రయివేటు విద్య వ్యవస్థ తెలంగాణ రాష్ట్రంలో కీలకమైన పాత్ర లో ఉంది. ప్రభుత్వాలు చేయాల్సిన పనిని ప్రయివేటు విద్య సంస్థలు చేస్తున్నాయి.. తెలంగాణ పిల్లలు ప్రపంచ వ్యాప్తంగా ఉన్నారు. తెలంగాణ నెంబర్ వన్ గా ఉండడం వల్ల కేంద్రం నిధులు తక్కువగా వచ్చే అవకాశం ఉంది. 16వ ఆర్థిక సంఘము సమావేశంలో కూడా చెప్పిన. వెనుకబడిన ప్రాంతాల్లో నిధుల కేటాయింపు ఎక్కువగా ఉంటే. తెలంగాణ పరిస్థితి ఎలా అని ప్రశ్నించా. దక్షిణ భారతదేశం అంటే చిన్నచూపు. బాగా పనిచేయడం కూడా మనకు ఇబ్బంది గా ఉంది బాగా పనిచేసే వారిని ప్రోత్సహించడం ముఖ్యం. సీఎం రేవంత్ కూడా ఆలోచన చేయాలి. ప్రయివేటు పాఠశాలల పట్ల చిన్నచూపు తగదు. ప్రభుత్వ. ప్రయివేటు స్కూల్స్ రెండు కండ్లు.. ఎస్సి. ఎస్టీ విద్యార్థులను ప్రభుత్వం చిన్నచూపు చూసింది 10 నెలలు అయిన నిధులు రాలేదు. బెస్ట్ ఆవేలబుల్ స్కూల్ నిధులు ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్, సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా ఐదు లక్షల బీమా స్వంతంగా చేసిన ఈ జిల్లా గౌరవము పెంచారు. ఈ ఏడు కూడా 5 లక్షల ఉచిత భీమా పథకం అందిస్తా విద్యార్థులలో నాలెడ్జ్ ఉంది కానీ మాట్లాడే తత్వం పెరగాలి. కుటుంబ సంస్కృతి పెరగాలి కుటుంబ బంధాలు బలపడే విధంగా టీచర్లు కూడా బోధన చేయాలి. తల్లిదండ్రుల విలువ పిల్లలకు తెలిసే విధంగా చూడాలి. కుటుంబ బాంధవ్యాలు పెరిగే విధంగా చూస్తే ప్రయోజనం మన కుటుంబం. మన ఊరు. మన రాష్ట్రం మన దేశం గూర్చి ఆలోచన వచ్చేలా పిల్లల్లో మార్పు తేవాలి.

## మృతుడి బంధువుల అందోళన

**భారీ ట్రాఫిక్ జామ్**

**జోగులాంబ గద్వాల :** మల్దకల్ బస్టాండ్ చౌరస్తాలో తీవ్ర ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. .మద్దెల బండ గ్రామంలో బోయ నర్సింహులు మృతి హత్యగా భావించి మృతునికి మద్దతుగా బంధువులు రోడ్డుపై రాస్తారోకో చేసారు. నర్సింహులు ను చంపిన నిందితులను అరెస్ట్ చేయాలని మృతదేహంతో రోడ్డుపై భారీ నిరసనకు దిగారు. కలెక్టర్, ఎస్పీ వచ్చి న్యాయం చేసేదాక రోడ్డుపై మృతదేహాన్ని తరలించేదే లేదంటూ బంధువులు డిమాండ్ చరేసారు. ఈ నేపధ్యంలో వాహనాలు కిలోమీటర్ల మేర నిలిచిపోయాయి.

## అక్రమంగా అటవీ సంపద తరలిస్తున్న ముఠా గుట్టురట్టు

**భద్రాద్రి కొత్తగూడెం :** ఆటవీ సంపదను అక్రమంగా తరలిస్తున్న ముఠాను ఫారెస్టు అధికారులు అరెస్టు చేసారు. ముగ్గురిని అదుపులోనికి తీసుకున్న ఫారెస్ట్ అధికారులు. ట్రాక్టర్ తో పాటు దొంగచాటుగా తరలిస్తున్న జమాయిల్ సీజ్ చేసారు. వాటిని అటవీ శాఖ కార్యాలయానికి తరలించారు.

## ధర్మారంలో డిప్యూటీ సీఎం భట్టి పర్యటన

**పెద్దపల్లి జిల్లా :** దర్మారం మండలంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంత్రి శ్రీధర్ బాబు తో కలిసి సుడిగాలి పర్యటన చేసారు. నందిమేడారం, కటికనపల్లి లో 33/11 కె.వి సబ్ స్టేషన్ కు శంకుస్థాపన చేసారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమక్షంలో ధర్మారం వ్యవసాయ మార్కెట్ యార్డులో ధర్మపురి నియోజకవర్గంలోని ఆరు మండలాల మార్కెట్ కమిటీల ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ, ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ తదితరులు హాజరయ్యారు..

## కాంగ్రెస్ నేత సమ్మిరెడ్డి మృతి పట్ల టీపీసీసీ ఛీఫ్ సంతాపం



**హైదరాబాద్ :** కాంగ్రెస్ సీనియర్ నాయకులు, జమ్మికుంట మార్కెట్ కమిటీ చైర్మన్ సమ్మిరెడ్డి సమ్మిరెడ్డి హఠాత్తు మరణం పట్ల టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేసారు. సమ్మిరెడ్డి లాంటి ఒక ఆప్త మిత్రుణ్ని కోల్పోయాను. ఇది పార్టీకి వ్యక్తిగతంగా నాకు తీరని లోటు.మూడు దశాబ్దాల పాటు సమ్మిరెడ్డి విద్యార్థి దశ నుంచి అనేక పదవులు నిర్వహించి పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేసారు . ఆయన కొడుకు తో మాట్లాడి సంతాపాన్ని తెలియజేసి సానుభూతిని మహేష్ కుమార్ గౌడ్ ప్రకటించారు. సమ్మిరెడ్డి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నానని అయన అన్నారు.

## ప్రతిపక్ష నేతలంటే మాకు గౌరవం

**కరీంనగర్ :** డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క హాట్ కామెంట్స్ చేసారు. గత ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రజాస్వామ్యాన్ని ఖుని చేసింది. ప్రతిపక్ష హోదా లేకుండా సీఎల్పీ సీటును సైతం గుంజుకున్నారు. వాళ్ళ మాదిరిగా మేము ప్రవర్తించడం లేదని అన్నారు. అసెంబ్లీలో ప్రతిపక్ష గొంతు వినిపించాలని కోరుకుంటున్నాం.ప్రతిపక్ష నేతలు అంటే మాకు గౌరవం ఉంది. అసెంబ్లీలో అధికార పార్టీ ఎవరో ప్రతిపక్ష పార్టీ ఎవరో స్పీకర్ వెల్లడించారని అన్నారు. శాంతిభద్రతలు కాపాడడంలో మా ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత . శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఏం చేయాలో మాకు తెలుసు. ఇద్దరు ఎమ్మెల్యేల తగాద వెనుక కాంగ్రెస్ పెద్ద తలకాయ ఉందని బిజెపి ఆరోపించడం అర్థరహితమని అన్నారు. బిజెపి ఉనికి కోసం రాజకీయ డ్రామాలు ఆడుతుందని అన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే గండ్ర



**జయశంకర్ భూపాలపల్లి :** పేద, నిరుపేద ప్రజలకు సీఎం సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈరోజు శనివారం భూపాలపల్లి మంజూరునగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని మొగుళ్లపల్లి, టేకుమట్ల, రేగొండ, కొత్తపల్లిగోరి మండలాల్లోని పలు గ్రామాలకు చెందిన మొత్తం 60 మంది సీఎంఆర్ఎఫ్ లబ్దిదారులకు రూ.18,98,500 విలువ కలిగిన చెక్కులను ఎమ్మెల్యే జీఎస్సార్ చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.. అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలవడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు.పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రజాప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే గుర్తుచేశారు. సీఎం సహాయనిధి ద్వారా పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతుందని అన్నారు. ఆపదలో సీఎం సహాయ నిధి ఆపద్బాంధవునిలా ఆదుకుంటుంది అని తెలిపారు. మానవతాదృక్పథంతో సీఎం రేవంత్ రెడ్డి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ ఆర్థిక సహాయాన్ని మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఖరీదైన వైద్య చికిత్స చేసుకోలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ఎన్నో కుటుంబాలకు ఈ ఫండ్ ఆసరాగా నిలుస్తుందని, బాధితులు అవసరమైన సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్ ను సద్వినియోగపరచుకోవాలని సూచించారు.

**ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ లో మహా అన్నదానం..**

వినాయక నవరాత్రి వేడుకలను పురస్కరించుకొని భూపాలపల్లి లోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన గణనాథునికి పూజా కార్యక్రమాలు ఘనంగా సాగుతున్నాయి. కాగా, ఈరోజు మహాఅన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే స్వయంగా వందలాదిమంది భక్తులకు అన్నదానం చేశారు. ఆ వినాయక స్వామి కరుణాకటాక్షాలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలోని ప్రతీ కుటుంబం కూడా దినదిన అభివృద్ధి సాధించాలని స్వామి వారిని ప్రార్థించారు.


## తెలంగాణలో రాక్షస పాలన నడుస్తోంది

**స్టేషన్ ఘనపూర్ :** స్టేషన్ ఘనపూర్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద బీఆర్ఎస్ నేత డా. తాటికొండ రాజయ్య శనివారం మీడియా సమావేశాన్ని నిర్వహించారు. రాష్ట్రంలో ఒకవైపు హెడ్ లైన్ మేనేజ్మెంట్, ఇంకోవైపు ఇచ్చిన హామీలకు డెడ్ లైన్లను దాటవేస్తూ. ఒక అసమర్థుడి జీవనయాత్ర లాగా రేవంత్ ప్రభుత్వం కొనసాగుతుంది. నైతిక విలువలు, అభివృద్ధి అంటున్న కడియం శ్రీహరి ప్రాథమిక సభ్యత్వానికి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయకుండా. హైకోర్టు బెంచ్ కి, సుప్రీం కోర్టుకు వెళ్త అనడం సిగ్గుచేటు. దమ్ముంటే రాజీనామా చేసి కాంగ్రెస్ గుర్తుపై గెలవాలని అన్నారు. తెలంగాణలో రాక్షస పాలన నడుస్తుంది. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ గుండాలను ఉసిగొల్పి దాడులు చేపిస్తున్నాడు. ఆనాడు పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను రాళ్లతో కొట్టి చంపండి, చావు దప్పులు కొట్టండని మాట్లాడిందే రేవంత్ రెడ్డి. మా పార్టీ వాళ్ళెవరూ ఆయన మాట్లాడినంత అసహ్యంగా మాట్లాడలేదని అన్నారు



# 'బందీ' టీజర్ విడుదల

హీరో ఆదిత్య ఓం నటించిన చిత్రం 'బందీ'. ఈ సినిమా నుంచి టీజర్ విడుదలయ్యింది. తిరుమల రఘు దర్శకత్వం వహిస్తున్నారు. వెంకటేశ్వరరావు దగ్గుతో కలిసి గల్లీ సినిమా బ్యానర్‌పై ఈ సినిమాను నిర్మించారు. ఈ సందర్భంగా దర్శక నిర్మాత రఘు తిరుమల మాట్లాడుతూ 'ఇది నాకు మొదటి చిత్రం. ఈ ప్రయాణంలో ఎన్నో నేర్చుకున్నాను.ఆదిత్యం ఓం సపోర్ట్ వల్లే ఈ సినిమాను చేయగలిగా. సినిమా కేవలం ఒక్క క్యారెక్టరే ఉంటుంది. ఆదిత్య వర్మ అనే పాత్రతోనే ఈ మూవీ ఉంటుంది. ప్రకృతిని నాశనం చేస్తున్న కార్పొరేట్ కంపెనీలకు సపోర్టు చేసే పాత్రలో ఆదిత్య కనిపిస్తారు. అలాంటి లీగల్ అడ్వైజర్ పాత్రని అడవిలో వదిలేస్తే ఏమి జరుగుతుంది? అనేది ఆసక్తి కరంగా ఉంటుంది. ప్రకృతిని ఎలా కాపాడుతాడు? అన్నది చివరకు చూస్తారు' అని వివరించారు. నిర్మాత కారుమూరు, యూఎస్ డిస్ట్రిబ్యూటర్, వీఎఫ్ఎక్స్ హెడ్ జాకబ్ మాట్లాడారు.





# టార్చ్ బేరర్‌గా విజయ్..

## 'దళపతి 69' అనౌన్స్‌మెంట్ వచ్చేసింది

తమిళ సూపర్ స్టార్ దళపతి విజయ్ చివరి చిత్రం అనౌన్స్‌మెంట్ వచ్చేసింది. రాజకీయల్లోకి ఎంట్రీ విజయ్ సినిమాలకు గుడ్ బై చెప్పబోతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. అందరూ గోట్ సినిమానే విజయ్‌కు చివరి చిత్రం అనుకున్నారు. అయితే గోట్ కాకుండా అభిమానుల కోసం మరో సినిమాను ప్రకటించాడు విజయ్. తన చివరి చిత్రం ప్రజ సమస్యలపై ఉండబోతున్నట్లు ప్రకటించాడు. విజయ్ ప్రస్తుతం 'ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్' సినిమా సక్సెస్‌లో ఉన్న విషయం తెలిసిందే. వెంకట్ ప్రభు దర్శకత్వం వహించిన ఈ సినిమా సెప్టెంబర్ 05న వరల్డ్ వైడ్‌గా విడుదలై మంచి విజయాన్ని అందుకోవడమే కాకుండా.. రూ.300 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. అయితే ఈ సినిమానే విజయ్‌కు చివరి చిత్రం అని ప్రచారం జరిగింది. విజయ్ పాలిటిక్స్‌లోకి ఎంట్రీ ఇస్తుండటంతో అభిమానులు కూడా దళపతికి ఇదే లాస్ట్ మూవీ అని గోట్ సినిమాకు తరలివెళుతున్నారు. అయితే తాజాగా దళపతి 69 సినిమాకు సంబంధించి అప్‌డేట్‌ను పంచుకున్నారు మేకర్స్. దళపతి 69 గా వస్తున్న ఈ ప్రాజెక్ట్‌ను కార్తీ (ఖాకీ) సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న హెచ్.వినోద్ దర్శకత్వం వహించబోతున్నాడు. అనిరుధ్ సంగీతం అందించనుండగా.. కన్నడ టాప్ బ్యానర్ కేవీఎన్ ప్రొడక్షన్ ఈ మూవీని నిర్మించనుంది. వచ్చే నెల మొదటి వారం నుంచి ఈ సినిమా షూటింగ్ ప్రారంభం కానుందని సమాచారం. ప్రేమలు ఫేమ్ మమితా బైజు ఈ సినిమాలో కథానాయికగా నటిస్తుందని టాక్. ఈ సినిమాను అక్టోబర్ 2025న వరల్డ్ వైడ్‌గా ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం వెల్లడించింది.

# మన్యం ధీరుడు రిలీజ్‌కి రెడీ

ఆర్.వి.వి. మూవీస్ పతాకంపై ఆర్.పార్వతీదేవి సమర్పణలో నరేష్ డెక్కల దర్శకత్వంలో ఆర్ వి వి సత్యనారాయణ నటించి, నిర్మించిన చిత్రం 'మన్యం ధీరుడు'. అల్లూరి సీతారామరాజు పాత్రలో ఆర్ వి వి సత్యనారాయణ అత్యంత అద్భుతంగా నటన ప్రదర్శించిన ఈ చిత్రాన్ని ఈనెల 20వ తేదీన విడుదల చేయబోతున్నారు. అరుకు, పాడేరు, హిమాచల్‌ప్రదేశ్, కాశ్మీర్‌లోని అందమైన ప్రదేశాలలో చిత్ర నిర్మాణం పూర్తి చేసుకుంది. అల్లూరి సీతారామరాజు నిజ రూప చరిత్రను వెండి తెరపై అవిష్కరించడానికి ఆర్ వి వి సత్యనారాయణ గుర్రపు స్వారీ, కత్తి యుద్ధం, విలు విద్యలో శిక్షణ తీసుకున్నారు. యదార్ధ సన్నివేశాలు, యదార్ధ సంఘటనలు ప్రజలకి అందించాలనే సంకల్పంతో ఈ చిత్రాన్ని నిర్మించారు. బానిస సంకెళ్ళు తెంచుకుని బ్రిటీష్ తెల్ల దొరల పాలనకు చరమగీతం పాడే సన్నివేశాలు ఒళ్లు గగుర్పొడిచే విధంగా ఉంటాయి. ఈ చిత్రం కోసం భారీ ఖర్చుతో ఒక ఊరినే నిర్మించారు. అక్కడ చిత్రీకరించిన సాహసోపేత సన్నివేశాలు ఎన్నో మన కళ్ళకు కట్టినట్టు చూపించే చిత్రమిది. అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించే రీతిలో ఈచిత్రాన్ని తీర్చిదిద్దారు. ఈ సినిమా అందర్నీ మెప్పింస్తుందనే నమ్మకాన్ని చిత్ర బృందం వ్యక్తం చేసింది. ఈ చిత్రానికి సంగీతం: పవన్ కుమార్, కెమెరా : వినీత్ ఆర్య, ఫరూక్, ఎడిటర్: శ్యామ్ కుమార్.



# మహిళలు కూడా వేధింపులు జరిగినప్పుడు తప్పకుండా స్పందించాలి

కేరళ ప్రభుత్వం హేమ కమిటీ రిపోర్ట్ బయటపెట్టిన అనంతరం నుంచి పలు ఇండస్ట్రీల నుంచి మేము కుడా వేధింపులు ఎదుర్కొన్నట్లు హీరోయిన్‌లు వెల్లడిస్తున్న విషయం తెలిసిందే. తాజాగా బీజేపీ ఎంపీ హేమ మాలిని కూతురు నటి ఈషా డియోల్ కూడా వేధింపులను ఎదుర్కొన్నట్లు తెలిపింది. అయితే ఆ ఘటన జరిగినప్పుడు వెంటనే స్పందించానని తెలిపింది. మహిళలు కూడా వేధింపులు జరిగినప్పుడు తప్పకుండా స్పందించాలని వెల్లడించింది. 2005లో వచ్చిన దాస్ అనే సినిమా ఈవెంట్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ వేడుక పుణెలో జరుగగా.. సినిమాలో నటించిన వారితో కలిసి ఆ ఈవెంట్‌కు వెళ్లాను. అయితే మమ్మల్ని చూసేందుకు జనాలు చాలామంది వచ్చారు. వారికి కంట్రోల్ చేయడానికి బౌన్సర్‌లు కూడా ఉన్నారు. అయితే మేము వేడుక జరుగుతున్న హాల్‌లోకి వెళుతుండగా.. ఒక వ్యక్తి నన్ను అసభ్యకరంగా తాకాడు. నాకు చిర్రెత్తుకొచ్చింది. వెంటనే అతడిని బయటకు లాగి చెంపమీదా గట్టిగా కొట్టాను. అక్కడ ఉన్నవాళ్లంతా షాక్ అయ్యారు. ఈ విషయం తరువాత సద్దుమణిగింది. సాధారణంగా నేను చాలా ఓపికతో ఉంటాను. కానీ నేను అలా ఉంటున్నాను కాబట్టి ఏం చేయదు అనుకోవద్దు. నా సహనాన్ని పరీక్షిస్తూ ఎవరైనా తప్పుగా ప్రవర్తిస్తే తప్పకుండా వారికి గట్టి సమాధానమిస్తా. అలాగే మహిళలు కూడా ఘటన జరిగినప్పుడే స్పందించాలి అంటూ ఈషా డియోల్ చెప్పుకోచ్చింది.




# తమ్ముడు ఖైదీ అన్నయ్య జైలు?

కోలీవుడ్ స్టార్ సూర్య ప్రస్తుతం కంగువ సినిమాతో త్వరలో ప్రేక్షకులను పలకరించబోతున్నారు. ఈ సినిమా మీద సూర్య చాలా నమ్మకంగా ఉన్నారు. శివ డైరెక్షన్ లో తెరకెక్కిన కంగువ సినిమా అసలైతే అక్టోబర్ 10న దసరా కానుకగా రిలీజ్ అవ్వాల్సి ఉన్నా రజిని వేటయ్యన్ కోసం ఆ సినిమాను వాయిదా వేసుకున్నారు. సినిమాను నవంబర్ 14న రిలీజ్ చేసే ప్లానింగ్ లో ఉన్నట్టు తెలుస్తుంది. ఈ సినిమా తర్వాత సూర్య కార్తీక్ సుబ్బరాజ్ డైరెక్షన్ లో ఒక సినిమా చేస్తున్నాడు. ఈ సినిమాకు సంబందించిన గ్లింప్స్ చూసి ఫ్యాన్స్ మరోసారి వింటేజ్ సూర్యని చూస్తామని గట్టిగా ఫిక్స్ అయ్యారు. సూర్య 44 గా ప్రచారంలో ఉన్న ఈ సినిమా టైటిల్ జైలు అని పెట్టబోతున్నారట. ఈ సినిమాలో సూర్య గ్యాంగ్ స్టర్ గా కనిపించనున్నారు. సూర్య 44 సినిమాలో బుట్ట బొమ్మ పూజా హెగ్డే హీరోయిన్ గా నటిస్తుంది. ఈ సినిమాలో నందితాదాస్ కూడా నటిస్తుందని కోలీవుడ్ వర్గాల సమాచారం. కార్తీ లోకేష్ కనకరాజ్ కాంబోలో ఖైదీ సినిమా రాగా ఇప్పుడు సూర్య కార్తీక్ సుబ్బరాజ్ కాంబోలో జైలు సినిమా వస్తుంది. ఈ సినిమాలో సూర్యతో పాటు కార్తీ కూడా స్పెషల్ క్యామియో రోల్ చేస్తున్నట్టు సమాచారం. సూర్య కార్తీ ఇద్దరు కలిసి కనిపిస్తే ఫ్యాన్స్ కు మంచి ట్రీట్ అందిస్తారని చెప్పొచ్చు. సూర్య 44 కచ్చితంగా ఫ్యాన్స్ కి సూపర్ ట్రీట్ అందిస్తుందని అంటున్నారు. మరి ఈ సినిమా ఎలా ఉంటుందో రిలీజ్ అయితేనే గానీ తెలియదు.



## 'హరిహర వీరమల్లు' షూటింగ్ అప్‌డేట్.. పవన్ సెట్లో అడుగుపెట్టేది అప్పుడే.!

ఏపీ డిప్యూటీ సీఎం, నటుడు పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా నటిస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ హరిహర వీరమల్లు పిరియడికల్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం ఆగిపోయిన విషయం తెలిసిందే. ఏపీ ఎన్నికల టైంలో బిజీగా ఉన్న పవన్ ఈ సినిమాకు గ్యాప్ ఇచ్చాడు. అయితే ఏపీ ఎన్నికలు అయిపోయి ప్రస్తుతం కొత్త ప్రభుత్వం ఏర్పాటైన విషయం తెలిసిందే. పవన్ కూడా డిప్యూటీ సీఎం బాధ్యతలు తీసుకున్నాడు. అయితే పవన్ డిప్యూటీ సీఎం తన సినిమాలను ఎప్పుడు కంప్లీట్ చేస్తాడా ఎప్పుడెప్పుడు చూద్దామా ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలోనే పవన్ నటిస్తున్న హరిహర వీరమల్లు నుంచి సాలిడ్ అప్‌డేట్ వచ్చింది. తాజా సమాచారం ప్రకారం పవన్‌కల్యాణ్ 'హరిహర వీరమల్లు' చిత్రానికి డేట్స్ ఇచ్చారని తెలుస్తోంది. ఇందుకోసం విజయవాడలోనే షూటింగ్ సెట్‌ని వేస్తున్నట్లు సమాచారం. ఈ నెలఖరు లేదా అక్టోబర్ ఫస్ట్ వీక్‌లో పవన్‌కల్యాణ్ షూటింగ్‌లో పాల్గొనే అవకాశం ఉంది. రిపబ్లిక్ డే రోజున ఈ సినిమాను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారని సమాచారం ఉండగా.. షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్‌కు తక్కువ సమయం ఉండడంతో ఏప్రిల్ వరకు వెళుతుందని టాక్ నడుస్తోంది. రూల్స్ రంజన్ దర్శకుడు జ్యోతి కృష్ణ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. రెండు భాగాలుగా వస్తున్న ఈ చిత్రం మొదటి పార్ట్ 'హరిహర వీరమల్లు పార్ట్: స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో ప్రేక్షకుల రాబోతున్నది. ఈ చిత్రంలో నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ, బాబీ డియోల్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి ఈ చిత్రానికి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.



PMR Publication,Thurkayamjal 4-136/12, 9100900918